ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
ఆదివారం | 24 మార్చి, 2024 | పేజీలు : 8



సాగర్ ప్రాజెక్టును పరిశీలించిన కెఎంఆర్‌బి బృందం వివరాలు మెయిన్ లో

# భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో మతోన్మాద శక్తులను ఓడిద్దాం




**ప్రజాపక్షం/నల్లగొండః** భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో మతోన్మాద శక్తులను ఓడిద్దామని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని నిరుద్యోగులను మోసం చేసిన మోడీని ఈ ఎన్నికల్లో ఓడిద్దామని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి టి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల 93వ వర్ధంతిని పురస్కరించుకుని ఏఐవైఎఫ్ నల్లగొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో సిపిఐ కార్యాలయంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటంలో భగత్ సింగ్ నిర్వహించిన పాత్ర యావత్తు దేశం విస్మరించరానిదని, దేశ స్వాతంత్ర్య సముపార్జన ధ్యేయంగా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన భగత్ సింగ్ స్వాతంత్ర్యం అనంతరం కుల,మతాలకు అతీతంగా ధనిక, పేద తారతమ్యాలు లేని, అవినీతి రహిత సమ సమాజ స్థాపన కలలు కన్నాడని వారు అన్నారు. మతోన్మాత ముక్త భారతం సాధించడానికి భగత్ ఆలోచనలు, ఆయన చూపిన కార్యచరణ, మనకు తరగని స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు. మతోన్మాద రాజకీయాలను సమూలంగా ఓడించడమే భగత్ సింగ్‌కు నేటితరం అందించగలిగే నిజమైన నివాళి అని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు బూడిద సురేష్ మురళీకృష్ణ, ఉపాధ్యక్షులు నవీన్, జిల్లా నాయకులు ఆంజనేయులు, శంకర్, మహిళా సమైక్య జిల్లా కన్వీనర్ గిరి రమ, పాల్గొన్నారు.

# ఓటు ఆవశ్యకతపై అవగాహన పెంచాలి




### అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత

**ప్రజాపక్షం/సూర్యాపేటకలెక్టరేట్:** లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో స్వీప్ కార్యక్రమాలు ఎక్కువగా చేపట్టాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ బిఎస్ లత అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో స్వీప్ కార్యక్రమాల్లో భాగంగా ఓటు ఆవశ్యకత వాల్ పోస్టర్, ఫ్లెక్సీలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని అసెంబ్లీ సెగ్మెంట్ లలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఆ దిశగా సంబంధిత అధికారులు పటిష్ఠ చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో లాగన్ నందు బ్యాంక్ ట్రాన్సక్షన్, మానిటరింగ్ సెల్‌ను ఎల్‌డిఎం బాపూజీ, జెడ్‌పి సిఇవో అప్పారావు, డిఆర్‌డివో మధుసూదనరాజు లతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎవో సుదర్శన్‌రెడ్డి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాసరాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ మున్సిపాలిటీలో చైర్మన్‌ల బోర్డు మార్చిన మున్సిపల్ అధికారులు

* ప్రజాపక్షం కథనానికి స్పందన




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** నల్లగొండ మున్సిపాలిటీ చైర్మన్‌గా గత కొంత కాలంలోనే ముగ్గురు చైర్మన్లు మారినప్పటికీ 2020లో చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన బిఆర్‌ఎస్ చైర్మన్ మందడి సైదిరెడ్డి పేరుతో బోర్డు మార్చకుండా ఉండటంతో ప్రజాపక్షం శుక్రవారం చైర్మన్ మారినా బోర్డులో చైర్మన్ల పేరు మారలేదనే కథనం ప్రచురించడం జరిగింది. దీనిపై మున్సిపల్ అధికారులు స్పందించి నూతన చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి పేరుతో కొత్త బోర్డులను ఏర్పాటు చేశారు.

## ప్రతిపక్షాలే లక్ష్యంగా బిజెపి దాడులను ఖండించండి

**ప్రజాపక్షం / మోత్కూర్:** దేశంలో ప్రతిపక్షలే లక్ష్యంగా బీజేపీ చేస్తున్న దాడులను, ప్రజలు, ప్రజాస్వామ్య వాదులు, అన్ని ప్రతిపక్ష పార్టీలు ముక్త కంఠంతో ఖండించాలని, సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బోల్లు యాదగిరి కోరారు. శనివారం నిర్వహించిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికలు జరుగుతున్న తరుణంలో, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రతిపక్షాలను బలహీన పరిచెందుకే, కేంద్ర దర్యాప్తు సంస్థలను ప్రయోగిస్తున్నారని విమర్శించారు. తరువాయి 5లో

## ఒయు ఉద్యమ కెరటం అశోక్‌కు డాక్టరేట్



వివరాలు 5లో...

## ఆలయంలో చోరీ

**ప్రజాపక్షం/చండూరు:** మండల పరిధిలోని ఉడుతలపల్లి గ్రామంలో గల శ్రీ కోదండరామ స్వామి దేవాలయంలో శుక్ర వారం రాత్రి దొంగలు దేవాలయం ప్రధాన తలుపు తాళ్ళంను విరగగొట్టి ఆల య గర్భ గుడిలో ఉన్న స్వామి వారి పుస్తె ,మెట్టలు తోపాటు స్వామికి వెండితో చేయించిన శరగోపంను చోరి చేశారు. హుండి తాళం విరగొట్టి అందులో ఉన్న కానుక లను తోసుకెళ్ళారు. వీటి విలువ 30వేల వరకు ఉంటుందని దీనిపై ఆలయ పూజారి గ్రామ పెద్దలకు తెలియజేశారు. వెంటనే అప్రమత్తమైన గ్రామ మాజీ సర్పంచ్ కొరిమి ఓంకారం చండూరు ఎస్ఐ సురేష్ కుమార్‌కు ఫిర్యాదు చేశారు.

## సమాజ సేవకు ముందుకు రావాలి.. ఎస్ఐ



**ప్రజాపక్షం / మిర్యాలగూడ:** ఏ దిక్కులేని అనాథ పిల్లలు, వృద్ధులు, యాచకులను మంచి మనస్సుతో ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని వన్‌టౌన్ ఎస్ఐ శ్రీనునాయక్ అన్నారు. ఎస్ఐ శ్రీనునాయక్ కుమారుడు నిక్షిత్ జన్మదినాన్ని పురస్కరించుకోని శనివారం ఫెయిత్‌బంజారా ఆశ్రమ చిన్నారు లకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ తల్లిదండ్రుల ఆదరణ కోల్పోయిన వారిని పాస్టర్, సామా జికవేత్త ధీరావత్ హన్యానాయక్ వారిని అక్కున చేర్చుకోని బావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతున్నారని అన్నారు. అనాథ పిల్లల విద్యాభివృద్ధికి దాతలు సహకరిస్తే వారి ఉజ్వల భవిష్యత్తుకు మంచి పునాదులు వేసిన వారమవుతామన్నారు. కార్యక్రమంలో రమాబాయి, చిన్నారులు పాల్గొన్నారు.

## క్విజ్ పోటీల్లో కెఆర్‌ఆర్ విద్యార్థులకు ప్రథమస్థానం



**ప్రజాపక్షం/కోదాడ:** వరంగల్ జిల్లా వర్ధన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అర్థశాస్త్రం విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో కోదాడ కెఆర్‌ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రథ మస్థాం కైవసం చేసుకున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎం.నాగు శని వారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈసందర్భంగా క్విజ్ పోటీల్లో విజేతలుగా నిలిచిన బిఏ విద్యార్థులు నాగునా యక్,లావణ్య,గణేష్, జూనియర్స్ విభాగంలో అనిల్,రాకేష్ భూమికలను కళాశాల ప్రిన్సిపల్ నాగునాయక్, అధ్యాపకులు ఘనంగా అభినందించారు. కార్యక్రమంలో అర్థశాస్త్ర అధ్యాప కులు రామారావు,డాక్టర్ నిర్మల, రఫీ, రాజు, సైదమ్మ, సైదులు ఉన్నారు.

## నేడు విద్యుత్తు సరఫరా బంద్

**ప్రజాపక్షం/ శాలిగౌరారం:** శాలిగౌరారం మండల పరిధిలోని ఆకారం, భైరవునిబండ, వల్లాల, వంగమర్తి గ్రామాలకు 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో గల గ్రామాల్లో ఆది వారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు శాలిగౌరారం ట్రాన్స్‌కో ఏఈ శ్రీధర్ తెలిపారు. ఈ విద్యుత్ సబ్ స్టేషన్ లలో మరమ్మత్తులు చేస్తున్నందున ఆదివారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు అన్ని గ్రామాల్లో విద్యుత్ కి అంతరాయం కలుగుతుందని తెలిపారు. విద్యుత్ వినియోగ దారులు సహకరించాలని కోరారు

# భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ ఆశయాలను కొనసాగిస్తాం..



### భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ యాక్ట్ అమలు చేయాలి...ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్

**ప్రజాపక్షం/డిండి;** స్వాతంత్ర సమరయోధులు, విప్లవ యువ కిశోరులు భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 93వ వర్ధంతిని శనివారం స్థానిక డిండి మండలం సిపిఐ ప్రజా భవన్ నందు ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు ఎనమల్ల నవీన్, ఏఐఎస్ఎఫ్ దేవరకొండ డివిజన్ అధ్యక్షులు సురిగి వినయ్‌కుమార్‌లు మాట్లాడుతూ భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల యొక్క పోరాటాలు కొన సాగిస్తామన్నారు అతి చిన్న వయస్సులో వారు దేశ సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన రియల్ హీరోలని కొని యాడారు. నాడు స్వేచ్ఛ స్వాతంత్ర్యం, ప్రజా స్వామ్యం, లౌకి కవాద పరిరక్షణ కొరకు అనేక మంది ప్రాణత్యాగాలు చేసిన వారిలో భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లని గుర్తు చేసుకు న్నారు. నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం వారి రాజకీయ స్వలాభం కోసం స్వాతంత్ర్య సమరయోధుల జీవిత చరిత్రలను వక్రీకరిస్తూ కులాలకు, మతాలకు మధ్య చిచ్చుపెడుతూ పబ్బం గడుపుతు న్నారని మండిపడ్డారు. యువత భవిష్యత్ తరాల కోసం నాడు స్వాతంత్రోద్యమంలో తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహనీయులు చరిత్ర కలిగిన దేశం మనదని అలాం టిది నేడ మన దేశంలో ప్రభుత్వ సంస్థలను సైతం ప్రైవేట్ పరం చేస్తూ యువత యొక్క శ్రమను కార్పొరేట్ రంగాలకు ఊడిగం చేసేటువంటి కుట్రను బిజెపి నరేంద్రమోడీ కేంద్ర ప్రభుత్వం పన్నుతొందని అన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యో గాలు ఇస్తానని చెప్పి దేశంలోని యువతను మోసం చేశారని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని యువతకు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతి రేక వధానాలను తిప్పికొట్టాలని భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్ దేవ్‌ల యొక్క పోరాట స్ఫూర్తితో విద్యార్థులను యువకులను చైతన్య పరిచి నిరంకుశ వైఖరితో నడుస్తున్న బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగి స్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల జయంతి వర్ధంతి లను అధికారికంగా జరపాలని అదే విధంగా భగత్ సింగ్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యాక్ట్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఏఐవైఎఫ్ చెరుకుపల్లి కార్యదర్శి నాయక్ మధు, హనుమంతు, యూఎస్ఎఫ్ఐ డిండి మండల అధ్యక్షులు మైముద్, వెంకటేష్, అంజి, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్:** పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని అధికా రులు జాగ్రత్తలు వహించా లని జిల్లా కలెక్టర్ ఎస్.వెంక ట్రావ్ అన్నారు. శనివారం పెన్‌పహడ్ మండల కేంద్రం లోని జడ్పి ఉన్నత పాఠశా లను ఆయన అకస్మికంగా సందర్శించారు. ఈ సంద ర్భంగా జిల్లాలోని 67 పరీక్ష కేంద్రాలకు 67 మందిని స్పెషల్ ఆఫీసర్లను నియమించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. అక్కడ విద్యా ర్థులకు ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించారు. పరీక్ష కేంద్రంలోని సెల్‌ఫోన్లను అనుమతించవద్దని, అందరి విద్యార్థు లను తనిఖీ చేసి లోపలకు అనుమతించాలని కలెక్టర్ ఛీఫ్ సూపరిండెంట్ డిఎస్ వెంకటయ్యకు తెలిపారు. పాఠశాలలోని అన్ని పదవ తరగతి కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. సెంటర్ల వద్ద ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఛీఫ్ సూపరిండెంట్ డిఎస్ వెంకటయ్య, డివో డి. వెంకన్న, తహసిల్దార్ మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి



**ప్రజాపక్షం /నల్లగొండ టౌన్ :** విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ అన్నారు. శనివారం పట్టణంలోని అక్షర స్కూల్లో జరిగిన గ్రాడ్యుయేషన్, యంగ్ అచీవర్స్ డే కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. అతి తక్కువ ఫీజు తో విద్యార్థులకు ఉన్నత విద్యనందిస్తూ పట్టణంలో అనతి కాలంలోనే గుర్తింపు తెచ్చుకోవడం అభినందనీయమన్నారు. విద్యార్థులను తీర్చి దిద్దుతూ గత 20 ఏళ్లుగా సేవలందిం చడం గర్వకారణం అని, మున్ముందు ఇదే స్ఫూర్తితో విద్యా ర్థులను ఉన్నత లక్ష్యం వైపు తీసుకెళ్లాలని అన్నారు. పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులను ఉన్నత లక్ష్యం వైపు వెళ్లేలా ప్రోత్సహించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రద ర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్ర మంలో పాఠశాల చైర్మన్ కక్కిరేణి లక్ష్మీనారాయణ, అకాడ మిక్ కోఆర్డినేటర్ పోలోజు నాగేందర్, పాఠశాల ప్రిన్సిపాల్ అనూష, కౌన్సిలర్లు కేసాని వేణుగోపాల్ రెడ్డి, ఆంగోతు ప్రదీప్ నాయక్, నగేష్, పాఠశాల ఉపాధ్యాయులు ,విద్యా ర్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తాగునీరు అందించాల్సిన బాధ్యత తీసుకోవాలి




**ప్రజాపక్షం/నడిగూడెం:** మండలంలో ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి వేసవికాలం దృష్ట్యా తాగునీరు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని ఎంపిపి యాతాకుల జ్యోతిమధుబాబు అధికారు లను ఆదేశించారు. శనివారం మండల పరిషత్ కార్యాలయం నందు జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో బోరిం గులు,ఓవర్‌హెడ్ ట్యాంకులను అదికా రులు పర్యవేక్షించాలన్నారు. తాగునీరు అందని ప్రదేశాలకు గ్రామపంచాయతీ ట్రాక్టర్లను ఉపయోగించి నీటిసరఫరా చేయాలని అధికారులకు సూచించారు. అధికారులు నిర్లక్ష్యం వహిస్తే తగిన చర్యలు తీసుకుంటామన్నారు.ప్రతిరోజు సంబంధిత అధికారులు, ప్రత్యేకాధికా రులు విధిగా ఆయా గ్రామాల్లో పర్యవేక్షణ చేయాలని సూచించారు.గ్రామాల ప్రజలు నీటి విషయంలో ఇబ్బందులకు గురైతే పూర్తి బాధ్యత అక్కడ ఉన్న అధికారి బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాల న్నారు.సీజనల్ వ్యాదులు ప్రభలుతున్న దృష్ట్యా వైద్య ఆరోగ్యశాఖ అధికా రులు,సిబ్బంది అప్రమత్తంగా ఉండాల న్నారు.కార్యక్రమంలో తహసీల్ధార్ హేమ మాలిని, జడ్‌పిటిసి బాణాల కవితనాగ రాజు, ఎంపిడివో ఇమామ్,ఎంపిటిసిలు పల్లా నర్సిరెడ్డి గార్లపాటి మాలతిశ్రీనివాస రెడ్డి, గుండు శ్రీనివాస్ ,బడేటి వెంకటే శ్వర్లు, ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా భగత్‌సింగ్ వర్ధంతి



**ప్రజాపక్షం/నడిగూడెం:** మండల కేంద్రం లోని సుందరయ్యభవన్‌లో డివైఎఫ్ఐ ఆధ్వ ర్యంలో భగత్‌సింగ్ 93వ వర్ధంతి శని వారం నిర్వహించడం జరిగింది.ఈ సంద ర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాసాని కిషోర్ హజరై మాట్లాడుతూ దేశంలో పేద రికం, నిరుద్యోగం,అసమా నతలు లేని సమసమాజం కోసం కృషి చేయడమే భగ త్‌సింగ్‌కు ఘనమైన నివాళని తెలి పారు.భగత్‌సింగ్ చేసిన త్యాగాలు నేటి యువత గుర్తించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని,ప్రతి ఒక్కరు భగత్‌సిం గ్‌ను ఆదర్శంగా తీసుకుని సమాజంలో జరుగుతున్న అసమానతలు,దోపిడి వంటి పోరాటాల్లో యువత ముందుండాల న్నారు.కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయ కులు కొరట్ల బ్రహ్మయ్య, కాసాని రాంబాబు, వినోద్, ఉపేందర్, చంటి, గణేష్, వంశీ పాల్గొన్నారు..

# భగత్‌సింగ్ పాత్ర భారతదేశం విస్మరించరానిది




పల్లా నర్సింహారెడ్డి

**ప్రజాపక్షం/దేవరకొండ;** భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో మతోన్మాద శక్తులను ఓడిద్దాం అని సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని నిరుద్యోగులను మోసం చేసిన మోడీని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడిద్దామని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం షాహిద్ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 93వ వర్ధంతిని పురస్కరించుకొని ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో పల్లా పర్వత్‌రెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నర్సింహారెడ్డి మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటంలో భగత్ సింగ్ నిర్వహించిన పాత్ర యావత్తు దేశం విస్మరించరానిదని, 12 ఏళ్ళ అతి చిన్న వయస్సులోనే స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని 23 ఏళ్ల యువ ప్రాయంలో దేశం కోసం ప్రాణాలర్పించి ఎందరో యువతకు స్ఫూర్తిగా నిలిచి దేశ భక్తిని రగిలించిన సమరయోధుడు, విప్లవ మూర్తి భగత్‌సింగ్ అని కొనియాడారు. 1907 సెప్టెంబర్ 28న జన్మించిన భగత్ సింగ్ 23 ఏళ్ల చిరు ప్రాయంలో 1931 మార్చి 23న తన సహచరులు రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లతో కలిసి ఉరి తీయబడ్డారని, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పోరాడిన అత్యంత ప్రభావ శీల విప్లవకారులలో భగత్ సింగ్ అగ్రగణ్యుడని, ఈ కారణంగానే షాహీద్‌గా దేశ ప్రజలు కొనియాడారని ఆయన గుర్తు చేశారు. ప్రజలలో మత మౌఢ్యాన్ని పెంచే ధోరణులని భగత్ సింగ్ వ్యతిరేకించారని గుర్తు చేశారు. ప్రజల ఐక్యతను నర్వీర్యపరిచి ప్రజల ఐక్యతను చీల్చే మతోన్మాద రాజకీయాలు నేడు దేశంలో విచ్చలవిడిగా కొనసాగుతున్నాయని ధ్వజమెత్తారు. స్వాతంత్ర్య ఉద్యమకాలంలోనైనా నేటి కాలంలో నైనా అసలు సమస్యల నుండి ప్రజల దృష్టి మరల్చి దోపిడిదారులకు ఉపకరించే దేశ ద్రోహ కర్తవ్యాన్నే మతోన్మాద శక్తులు నెరవేరుస్తున్నాయని ఉద్ఘాటించారు. దేశ స్వాతంత్ర్య సముపార్జన ధ్యేయంగా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన భగత్ సింగ్ స్వాతంత్ర్య అనంతరం కుల, మతాలకు అతీతంగా ధనిక, పేద తారతమ్యాలు లేని, అవినీతి రహిత సమసమాజ స్థాపన కలలు కన్నాడని అన్నారు. మతోన్మాద రాజకీయాలను సమూలంగా ఓడించడమే భగత్ సింగ్‌కు నేటితరం అందించగలిగే నిజమైన నివాళి అని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భగత్ సింగ్ జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాలలో చేర్చి ఆయన జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహించాలని భగత్ సింగ్‌కు భారత రత్న ప్రకటించాలని, కేంద్రం తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యా విధానం 2020ని రద్దు చేయాలని, భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవ్‌ల పోరాట స్ఫూర్తితో నేటి యువత, విద్యార్థులు హక్కుల కోసం ఉద్యమించాలని , నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మైనోద్దీన్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూం బుచ్చిరెడ్డి, వెంకటయ్య, రామస్వామి, జయరాములు, పట్టణ కార్యదర్శి వెంకట్రాములు, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మల్లేష్, నాయకులు వెంకటేశ్వర్లు, శివకుమార్, మహేష్, జగన్, శంకర లక్ష్మణ్ పాల్గొన్నారు.

## అక్రమ నల్లా కనెక్షన్లను తొలగించాలని ఎంపిడిఒకు వినతి



**ప్రజాపక్షం/మునగాల:** మండల పరిధిలోని నర్సింహపురం గ్రామంలో కొంతమంది అక్రమంగా నల్లా కనెక్షన్లు తీసుకుని నీటిని వృధా చేస్తున్నారని గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారుడు వేమూరి సత్యనారాయణ శనివారం ఎంపీడీవో రమేష్ దీన్‌దయాల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓవర్ హెడ్ ట్యాంక్‌కు వెళ్లే మెయిన్ పైపులైన్‌కి ఏర్పాటు చేసిన అక్రమ నల్లా కనెక్షన్ల వల్ల నీరు వృధాగా పోయి గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ఇప్పటికే భూగర్భజలాలు అడుగంటిన నేపథ్యంలో గతంలో పోలిస్తే ప్రస్తుతం ఉన్న బోర్లు సగానికి పడిపోయిన సందర్భంగా ఇక ముందుముందు ఇంకా నీటి ఇబ్బందులు వచ్చే అవకాశం ఉన్నందున నూతన బోరు మోటారు ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయాలని ఎంపీడీవోను కోరారు.

## పౌష్టిక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



**ప్రజాపక్షం/ శాలిగౌరారం:** పిల్లలకు పౌష్టిక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ భవాని అన్నారు. శాలిగౌరారం మండల పరిధిలోని రామగిరిలోని అంగన్వాడి కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన పోషణ్ పక్వాడ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె చిన్నపిల్లల చేత అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలోని పిల్లల ఆరోగ్యం పట్ల, పౌష్టికాహారంపై పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది, పిల్లలు ,తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాల ప్రాముఖ్యతపై అవగాహన



**ప్రజాపక్షం/మర్రిగూడ:** లెంకలపల్లి గ్రామంలో శనివారం అంగన్వాడి సెంటర్లో సిరి ధాన్యాల ప్రాముఖ్యత ప్రాంతీయ పౌష్టికాహారము తయారుచేసి చూపించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ హాజరై మాట్లాడుతూ పూర్వ ప్రాథమిక విద్య అవశ్యకత రెండు సంవత్సరాల లోపు పిల్లలకు ఇవ్వవలసిన ఆహారము, సంరక్షణ, గర్భిణీ సమయంలో జాగ్రత్తలు పోషణ గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు ఏ అండాలు, పద్మ, ఆశాలు ఏ పద్మ, ఎస్సే సైదు బి, పంచాయతీ కార్యదర్శి, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

## నేడు జయరాం జాతర

**ప్రజాపక్షం/చివ్వెంల:** గిరిజనుల ఆరాధ్యదైవమైన జయరాం దేవుని జాతర,మేరామాయాడి జాతర ఆదివారం ప్రారంభంకానుందని ఆలయ పూజారి బానోతు లక్ష్మణ్‌నాయక్ తెలిపారు.శనివారం మండలంలోని జయరాంగుడి తండాలో ఆయన మాట్లాడుతూ గ్రామంలో కొలువై ఉన్న జాతర ప్రతి సంవత్సరం మాదిరిగానే హోళీ పండుగకు ముందు ఆదివారం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ జాతరకు సూర్యాపేట,నల్లగొండ, భువనగిరి, ఖమ్మం జిల్లాల నుండి కాకుండా ఇతర జిల్లాల నుండి భక్తులు భారీ మొత్తంలో వచ్చే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఈ జాతరకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఇష్టపడి చదువుకుని భవిష్యత్తుకు బాటలు వేయాలి




**ప్రజాపక్షం/కోదాడ:** విలువలతో కూడిన విద్యను అందించడంలో తేజ విద్యాసంస్థలు అగ్రస్థానంలో ఉన్నాయని, విద్యార్థులు ఇష్టపడి,కష్టపడి చదువుకుని భవిష్యత్తుకు బాటలు వేయాలని తేజ ఫౌండర్,డైరక్టర్ సోమిరెడ్డి,ఎం.ఎస్ విద్యా సంస్థల సీఈవో ఎస్ఎస్‌రావు, పాఠశాల డైరక్టర్ జానకిరామయ్యలు అన్నారు. శనివారం పట్టణంలోని తేజ పాఠశాలలో 20232024 విద్యా సంవత్సరంలో నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుస్తక ప్రవచనానికి బయట అనేక విషయాలను బోధించడంలో తేజ ఉపాధ్యాయులు కృతార్థులయ్యారన్నారు. పిల్లలు బాల్యాన్ని ఆస్వాదించాలని ఆడుతూపాడుతూ విద్యను అభ్యసించాలన్నారు. 450 మంది విద్యార్థులకు బహుమతులు అందించినట్లు ప్రిన్సిపల్ అప్పారావు తెలిపారు.కార్యక్రమంలో ఇంచార్జులు ఝాన్సీ, రామ్మూర్తి, సోమనాయక్, వెంకటేశ్వర్లు, రమేష్,గోపి,ఎస్ఎన్ఆర్, ఎస్విల్‌ఎస్, వీరభద్రం,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రమాణాలు పాటించని వైద్యశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం



**ప్రజాపక్షం/కోదాడ:** ప్రమాణాలు పాటించని వైద్యశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సూర్యాపేట జిల్లా వైద్యాధికారి కోటచలం అన్నారు.శనివారం పట్టణంలోని పలు ప్రైవేట్ వైద్యశాలలను,ల్యాబ్‌లు, స్కానింగ్ సెంటర్లను ఆయన ఆకస్మీకంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ పరీక్షలు, అబార్షన్‌లు చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. స్కానింగ్ సెంటర్‌లలో గర్భిణీల పరీక్ష నివేదికలను పరిశీలించారు. నర్సింగ్ హోమ్‌లలో కాన్పులు అయినా మహిళల వివరాలను పరిశీలించామన్నారు. జిల్లా వైద్యశాఖ కార్యాలయానికి కాన్పుల, పరీక్షల వివరాలను వసూలు చేస్తున్న బిల్లులను పరిశీలించామన్నారు. ఫిజియోథెరపి కేంద్రం పక్కన ల్యాబ్‌ను సీజ్ చేశామని, ధ్రువీకరణ పత్రాలు సమర్పిస్తే తిరిగి అనుమతులు ఇస్తామని తెలిపారు.రాష్ట్రవైద్యశాఖ డైరక్టర్ ఆదేశాల మేరకు ఈ తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు.

## పిహెచ్‌డి పట్టాను అందుకున్న గిరిజన వాసి



**ప్రజాపక్షం/చివ్వెంల:** కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగంలో పిహెచ్‌డి పట్టాను అందుకోవడం గర్వకారణంగా ఉందని ధారవత్ నాగేష్ అన్నారు.మండలంలోని జయరాంగుండి తండా గ్రామపంచాయతీ ఆవాస గ్రామమైన హలవతండాకు చెందిన ధారవత్ నాగేష్ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగంలో పిహెచ్‌డి పట్టాను అందుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని భోపాల్ నగరంలో ఎస్ఎస్‌యూ టిఎంఎస్ యూనివర్సిటీ 2024 లో పూర్తిచేసి కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగంలో ఈ పట్టాను అందుకున్నారు. గిరిజన గ్రామంలో పుట్టి బిటెక్, ఎంటెక్, పిహెచ్‌డి చేసి పట్టా అందుకోవడంతో గిరిజన జాతికే అత్యుత్తమ సంతోషదగ్గ విషయమని గ్రామస్తులు అతనిని కొనియాడారు. గిరిజన విద్యార్థులు పట్టుదలతో చదివి అత్యుత్తమ ఉద్యోగాలు,పురస్కారాలను గ్రామంలోని తోటి యువత అందుకోవాలని ఆయన కోరారు.

## అంగన్వాడీలో పోషణ పక్షం కార్యక్రమం

**ప్రజాపక్షం /తిరుమలగిరి సాగర్ :** ఐసిడిఎస్ అనుముల ప్రాజెక్ట్ పరిధిలోనే తిరుమలగిరి మండల కేంద్రంలోని రైతు వేదికలో పోషణ పక్షంలో భాగంగా సిడిపిఓ గంధం పద్మావతి శనివారం గర్భిణీలకు, బాలింతలకు,చిన్నారులకు పోషక ఆహారాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిరుధాన్యాలు బాలింతలు, గర్భిణులు పోషక విలువలు గల ఆహారాలను అలవాటు చేసుకోవాలని అన్నారు. అంగన్వాడి సెంటర్లో బాలింతలు గర్భిణీలు పిల్లలు ప్రభుత్వం అందించే పాలు గుడ్లు బాలమృతాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బాలింతలు, గర్భిణీలు చిరుధాన్యాలు తీసుకోవడం ద్వారా తల్లి బిడ్డ పౌష్టికంగా వృద్ధి చెందుతారు గర్భం దాల్చిన మహిళ ఆకుకూరలు, పాలు, గుడ్లు, చిరుధాన్యాలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో జానకి రాములు, ఐసిడిసి సూపర్వైజర్ నాగమణి, ఐసిపిఎస్ రమణ, మహిళా ప్రాంగణం ఇంచార్జ్ అనిత, అంగన్వాడి టీచర్స్ కళావతి, ఝాన్సీ రాణి, పుష్ప, రమణ, పాపమ్మ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండలో బిసి సామాజిక న్యాయ యాత్రకు ఘన స్వాగతం

ప్రజాపక్షం /నల్లగొండ టౌన్ : బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యుడు టైగర్ ఆర్ కృష్ణన్న ఆదేశాల మేరకు బిసి యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు గవ్వల భరత్ కుమార్ ఆధ్వ ర్యంలో సామాజిక న్యాయ యాత్ర రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సందర్భంగా శనివారం నల్లగొండకు చేరుకుంది. ఈ సందర్భంగా బిసి విద్యార్థి సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్దన్ గౌడ్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం తెలిపి బిసి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ చట్టసభల్లో బిసిల డిమాండ్లు సాధించాలని అన్ని రాజకీయ పార్టీలు బిసిల జనాభా తమాషా ప్రకారం సీట్లను కేటాయించాలని లేనియెడల బిసిల సత్తా ఏమిటో రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో చూపిస్తామని అన్ని రాజకీయ పార్టీలకు హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గుజ్జ కృష్ణ, నీలం వెంకటేష్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జిల్లపల్లి అంజి, యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కారింగ్ నరేష్ గౌడ్, విద్యార్థి సంఘం నాయకుడు కొంపల్లి రామన్న గౌడ , శివకృష్ణ ,పొగాకు రవికుమార్ యాదవ్ ,నిమ్మను కోటి శివకుమార్ ,పసన శ్రీకాంత్ కళ్యాణి, మనీషా ,లక్ష్మి ,ప్రసన్న ,మహాలక్ష్మి ,మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

* పార్లమెంట్ ఎన్నికలలో సరైన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలి

రానున్న పార్లమెంట్ ఎన్నికలలో బిసిలకు అన్ని పార్టీలు సరైన రీతిలో జనాభా దామాషా ప్రకారం సీట్లను కేటాయించాలని బిసి యువజన జాతీయ యువజన సంఘం అధ్యక్షులు భరత్ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్‌బిఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లా డారు. బిసిలకు అన్ని పార్టీలు సముచిత న్యాయం కల్పించాలన్నారు. బిసి బిల్లును పార్లమెంట్లో ప్రవేశపె ట్టాలని, బిసిల సంక్షేమానికి బిసి కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బిసిల సమస్యలు, వారి సంక్షేమం కోసం అన్ని రాజకీయ పార్టీలు పాటుపడా లని కోరారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు నీల వెంకటేష్, విద్యార్థి సంఘం జిల్లపల్లి అంజి, దుబ్బ కృష్ణ, రామకృష్ణ, మునాస, వంగూరి నారాయణ, గుండు వెంకటేశ్వర్లు, మిర్యాల యాదగిరి, తదితరులు ఉన్నారు.




## భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 93వ వర్ధంతి



ప్రజాపక్షం/నాంపల్లి; భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ ల 93 వర్ధంతి సందర్భంగా శనివారం వారి చిత్రపటాలకు ప్రజా నాట్య మండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్ త్యాగాలు నేటి యువత గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందని భగత్ సింగ్ అంటే యువతకు ఉత్తేజమని ప్రతి ఒక్కరు భగత్ సింగ్‌ను ఆదర్శంగా తీసుకొని నేటి సమాజంలో జరు గుతున్న అసమానతలు దోపిడిపైన నిర్వహించే పోరాటాల్లో యువత ముందుండాలని ఆయన తెలిపారు. భగత్ సింగ్ కలలు కన్న సమాజం నేడు లేదని నేటి కార్పొరేట్, పెట్టుబడిదారులు లాభాల కోసం యువతను గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాల, చెడు వ్యసనాల వైపు తీసుకెళ్లారని ఆయన ఆరోపించారు. భగత్ సింగ్ స్ఫూర్తితో యువత సక్రమైన మార్గంలో తీసుకురావడం కోసం ప్రజానాట్యమండలి ఆట పాటె ప్రజల్ని మేల్కోల్పుతూ అనేక పోరాటాలు చేస్తుందని ఈ పోరాటాలలో యువత మొత్తం కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు కొమ్ము లక్ష్మయ్య, అరుణ్, ముఖేష్, లక్ష్మణ్, ప్రణీత్, హర్షిత, పావని తదితరులు పాల్గొ న్నారు.

## యువకులు ఓటును సద్వినియోగం చేసుకోవాలి




ప్రజాపక్షం/ మిర్యాలగూడ: ఓటును యువ కులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్‌వో, ఆర్డీవో జి.శ్రీనివాస్ అన్నారు. శనివారం స్థానిక కేవిఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిం చిన సిస్టమేటిక్ ఓటర్ల ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టో రల్ పార్టిసిపేషన్ (స్వీప్) కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి ఓటు పునాది అని అన్నారు. విద్యార్థులు ఓటు హక్కుపై సరైన అవగాహన కలిగి ఉండాలన్నారు. అందరూ కూడా సరైన విధంగా ఓటు హక్కును వినియో గించుకోవాలన్నారు. కార్యక్రమంలో సీఈవో జడ్పీ, జిల్లా నోడల్ అధికారి ప్రేమ్‌కరణ్‌రెడ్డి, తహసీల్దార్ ఎన్.హరిబాబు, కళాశాల ప్రిన్సిపల్ భిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.

# అన్ని ఎంపీ స్థానాల్లో పోటీ చేస్తాం

ప్రజాపక్షం /నల్లగొండ: అధికార దాహంతో బిజెపి నేతలు డబ్బాలు కొట్టుకుంటున్నారని, తెలంగాణలో బిజెపి భూస్థాపితమైందని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులు కెఏపాల్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇప్పటికే రూ.7ల క్షల కోట్ల అప్పులలో కూరుకుపోయిందని ఆరోపిం చారు. శనివారం నల్లగొండలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రం లోని అన్ని స్థానాలలో తమ పార్టీ బరిలో ఉంటుందని, ఇప్పటికే వరంగల్ నుంచి బాబుమోహన్‌ను ప్రకటించా మన్నారు. నల్లగొండ నుంచి పోటీ చేసేందుకు ముగ్గురు బలమైన అభ్యర్థులు ఆసక్తి చూపిస్తున్నారని, త్వరలోనే అన్ని స్థానాలలో అభ్యర్థులను ప్రకటిస్తామన్నారు. నల్ల గొండ జిల్లా అభివృద్ధిపై బిఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు అబద్ధపు మాటలు చెపుతున్నారని ఆరోపించారు. తెలం గాణ రాష్ట్ర వ్యాప్తంగా నీటి సమస్య ఉందని, వాటర్ మినిస్టర్‌ను మార్చమని చెప్పినా మార్చలేదన్నారు. ఎన్ని కలలో ఇచ్చిన కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు అమలు కాలే దని, తమ్ముడు రేవంత్ రెడ్డి వచ్చి నన్ను చాలా సార్లు కలిశారన్నారు. ఇంకో తమ్ముడు కోమటిరెడ్డి చాలా చెపు తున్నాడని, రైతు బంధు డబ్బులు ఐదు వేల కోట్లు ఎటు పోయాయని ప్రశ్నించారు. గత పాలనలో రూ.25ల క్షల కోట్లు పెద్దలకు దోచి పెట్టారన్నారు. శాంతి సభకు పర్మిషన్ ఇవ్వకపోతే కెసిఆర్ ను చిత్తు గా ఓడించామని, నన్ను చంపించ డానికి కెసిఆర్ నాపై మూడు కేసులు వేశాడని ఆరోపించారు. మెగా కృష్ణారెడ్డి నన్ను చంపగలి గాడా మాజీ ఏపీ సీఎం రాజశేఖర్ రెడ్డి నన్ను చంపాలని కుట్ర పన్ని ముక్కలు అయిపోయాడన్నారు. గతంలో జరిగిన మునుగోడు ఎన్నికల్లో ఈవిఎం ట్యాపరింగ్ జరిగిందని, పార్టీ గెలుపుకు, రాష్ట్ర ప్రజల అభివృద్ధికి అవసరమైతే నా స్పిరిట్యువల్ పవర్ వాడుతానన్నారు. నేను దేవుని దూతనని, మీ కోసం వచ్చానని మీడియా హక్కులను కాపాడుతానన్నారు. ప్రజలు బిఆర్ఎస్, బిజెపిని ఓడిం చారని, ప్రజలను పట్టించుకోకుంటే కాంగ్రెస్ ను కూడా భూ స్థాపితం చేసిన రోజున ప్రజలు బాగుపడుతార న్నారు. అన్ని పార్టీలకు వివిధ రంగాల నుంచి ఫండ్స్ వచ్చాయి కానీ ప్రజాశాంతి పార్టీకి ఏ ఒక్కరూ ఒక్క రూ.100 కూడా ఇవ్వలేదన్నారు. ప్రజాశాంతి అభ్యర్థి బాబు మోహన్ ను వరంగల్ లో గెలిపించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలు దుర్విని యోగం చేస్తుందన్నారు.



## ముస్లిం కుటుంబాలకు బాసటగా రైస్ మిల్లర్స్ అసోసియేషన్

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: పవిత్ర రంజాన్ మాసంలో పలు ముస్లీం కుటుంబాలకు మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు బాసటగా నిలవడం ఆదర్శనీయమని సోషల్ సర్వీస్ ఆర్గ నైజర్, హ్యూమన్ రైట్స్ డిఫెండర్ షేక్ హమీద్ కొనియాడారు. శని వారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో పలు ముస్లీం కుటుంబాలకు ఆయన చేతుల మీదుగా రైస్‌మిల్లర్లు రంజాన్ కిట్లు పంపిణి చేసి మాట్లాడారు. కరోనా సమయంలో సైతం మిల్లర్లు పేదలకు సహాయం చేశారన్నారు. భక్తి శ్రద్ధలతో ప్రతి ఒక్కరు నెల రోజులపాటు రంజాన్ మాసంలో ముస్లింలకు శక్తివంచన లేకుండా సాయం అందించేందుకు దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో మసూద్, గఫ్బార్, అహ్మద్, నబీ, జానిపాషా, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

## గుడి తండాలో పోషణ పక్షం



ప్రజాపక్షం/కొండమల్లేపల్లి; మండల పరిధి లోని గుడితండా అంగన్‌వాడీ కేంద్రంలో శని వారం పోషణ పక్షం కార్యక్రమాను అంగన్ వాడీ సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సూపర్‌వైజర్ తిప్పర్తి రాధ గర్భిణీలు, బాలింతలకు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు లభించే ఆహార పదార్థాలపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహార వంటలు వండి అందరు భోజనం చేశారు. ప్రభుత్వం అందించే మధ్యాహ్న భోజనం, గుడ్లు, పాలను గర్భిణీలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ విజయ, ఆయా బాజు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు తదితరులు పాల్గొ న్నారు.

# జర్నలిస్ట్ యూనియన్ పేరిట వసూళ్లు

ప్రజాపక్షం/నల్లగొండ: ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి సన్మానం పేరిట అక్రమ వసూళ్లు చేస్తున్న వారిపై కేసు నమోదు చేయాలని టియుడబ్ల్యు జె (ఐ జేయు) జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణా రెడ్డి డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లాలో జర్నలిస్ట్ యూనియన్ పేరిట వసూలకు పాల్పడుతున్న జర్నలిస్టులపై టియుడబ్ల్యు జే (ఐజేయు) ఆధ్వర్యంలో డిఎస్ పి శివారం డ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కొంతమంది జర్నలిస్టు జిల్లా కేంద్రంలో యూనియన్ కు సంబంధం లేకున్నా చైర్మన్‌కు సన్మానం చేస్తామని నకిలీ కరపత్రం తయారు చేసి ఇటుక బట్టీలతోపాటు, లాడ్జిలు ఇతర సంస్థల నుంచి వసూళ్లకు పాల్పడుతూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. నకిలీ జర్నలిస్ట్‌లుగా చెలామణి అవుతూ డబ్బులు వసూళ్లకు పాల్పడినవారిపై స్వయంగా డబ్బులు ఇచ్చిన వారే యూనియన్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో గత కొంతకాలంగా ఏనాడు సంఘంతో పరిచయం లేని సభ్యత్వం లేని నకిలీ జర్నలిస్టుల ఆగడాలు,యూనియన్ గౌరవాన్ని దెబ్బతీస్తున్న జర్నలిస్టులు నకిలీ జర్నలిస్టులపై పోలీ సుల కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా నల్లగొండ జిల్లా అధ్యక్షులు దోటి శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షుడు పులిమామిడి మహేందర్ రెడ్డి, దోసపాటి సత్యనారా యణ, రెడ్డి పల్లి యాదగిరి, నల్లగొండ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు జిల్లా యాదయ్య,కత్తుల యాద గిరి, చిన్న పత్రికల సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల రామకృష్ణ, యాదగిరి, రవి, ఫోటోగ్రాఫర్స్ శ్రీనివాస్, విజయ్, కనకయ్య, అశోక్, చింత యాదయ్య తదిత రులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: భారతరత్న డాక్టర్ బీఆర్.అంబేద్కర్ యువజన సంఘం మిర్యాలగూడ నూతనంగా ఏర్పడిన స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్డీవో జి.శ్రీనివాస్‌రావుకు శనివారం పరి చయం చేశారు. అనంతరం ఆర్డీవో శ్రీనివాస్‌రావుకు శాలువా కప్పి పూల మొక్క ఇచ్చి గౌరవించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లా డుతూ మిర్యాలగూడ యువకులు చాలా చైతన్యవంతులని, ఎన్నో ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చినట్లు తెలిపారు. ఇంతమంది అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు ఐక్యంగా రావడం సంతోషమన్నారు. భవిష్యత్తులో సహాయ సహకారాలు ఖచ్చితంగా ఉంటాయన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి అంబేద్కర్ యువజన సంఘం పట్టణ కమిటీ కార్యవర్గం లిస్టును ఆర్డీవోకు సమర్పించారు. కార్య క్రమంలో దైద సత్యం, కత్తుల సూర్యనారాయణ, ఉబ్బపల్లి కాశయ్య, కోడిరెక్క శౌరి, కోట విజయ్‌కుమార్, పి.కుమారి, రేవూరి ప్రతాప్, కోడిరెక్క మట్టయ్య, దైద శ్రీనివాస్, రాంనాగయ్య, పోలెపాక సురేందర్, జొన్నపాల శ్రీనివాస్, కొమ్మరాజు వెంకన్న, నందిపాటి నరేష్, మర్రి జోజి, అశోక్, పరంగి సైదులు, రోహిత్, అవినాష్, పరంగి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# ఒయు ఉద్యమ కెరటం అశోక్‌కు డాక్టరేట్

**ప్రజాపక్షం / రామన్నపేట:** పుట్టిన కొన్నాళ్లకే పోలియో బారినపడ్డాడు. అయినా ఏ మాత్రం కృంగిపోకుండా జీవితంలో ఏదైనా సాధించాలనుకున్నాడు. తల్లిదండ్రుల సంరక్షణలో చదువులో రాణించాడు. పట్టు వదలని విక్రమార్కుడిలా భీష్మించాడు. ఉన్నత చదువుల్లో రాణిస్తూనే తెలంగాణ మలిదశ ఉద్యమంలో ఉద్యమ కెరటమయ్యాడు. రాజకీయాల్లో రాణించాడు. తనలాంటి అంగవైకల్యం గలవారికి రాజకీయాల్లో సమాన అవకాశాలు దక్కేలా చూడాలని పరిశోధన మొదలుపెట్టాడు. ఆ పరిశోధన విజయవంతంగా పూర్తి చేసుకొని ప్రఖ్యాత ఉస్మానియా యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ పట్టా అందుకున్నాడు యాదాద్రి జిల్లాకు చెందిన ఎర్రోళ్ల(నకిరేకంటి) అశోక్. మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన అశోక్ ఉస్మానియా యూనివర్సిటీలో రాజనీతి శాస్త్రం పొలిటికల్ పార్టిసిపేషన్ పర్సన్స్ విత్ డిజబులిటి ఏ స్టడీ ఆఫ్ తెలంగాణ స్టేట్ అనే అంశంపై ఓయూ రాజనీతి శాస్త్రం విశ్రాంత ప్రొఫెసర్ జాడి ముసలయ్య పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేశారు. రాజకీయ హక్కుల కోసం అనే అంశంపై తన పరిశోధన గ్రంధాన్ని సమర్పించారు. అందుకు అత్యున్నత పీహెచ్‌డీ డిగ్రీని ఉస్మానియా యూనివర్సిటీ ప్రకటించింది. ఈ పరిశోధన దేశ, రాష్ట్ర రాజకీయాల్లో దివ్యాంగులకు అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల్లో రాజకీయ ప్రాధాన్యత లేనందున వారికి చట్టసభల్లో ఖచ్చితమైన అవకాశాలు కల్పించాలని తెలియపరుస్తూ వివిధ రాజకీయ పార్టీలు, నాయకులు ఈ అంశం ఎంతో ఉపయోగపడుతుందన్నారు.



**కుటుంబ నేపథ్యం...** మండలంలోని వెల్లంకి గ్రామంలో ఎర్రోళ్ల మల్లయ్య నరసమ్మలకు అశోక్ జన్మించాడు. ఒక ఆడబిడ్డ, ఐదుగురు అన్నదమ్ముల్లో చివరి వ్యక్తి. అర్ధాంగి శ్రావణి, కూతురు హాశశ్రీ, కుమారుడు ఓపీర్ కరుణకుమార్‌లు నిరుపేద కుటుంబంలో పుట్టి చిన్ననాటి నుంచే ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నారు. తన అక్క వివిధ ప్రాంతాలకు వలస కూలీలకు పనులకు వెళ్లేవారు. ఆ సందర్భంలో ప్రాథమిక విద్యాభ్యాసం ఆటంకం ఏర్పడిన చదువును ఎక్కడ నిర్లక్ష్యం చేయలేదు. ప్రపంచంలోనే ఉన్నత విద్యావంతులు, మేధావుల్లో ఒకరైన డాక్టర్ బీఆర్.అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకున్నారు. తన మేనమామ కాసర్ల లింగయ్య, భువనగిరి మాజీ జడ్పీటీసీ సందెల సుధాకర్ ప్రోత్సాహంతో సొంతూరు వెల్లంకి ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేశారు. అనంతరం నేత పని చేసుకుంటూనే రామన్నపేట ప్రభుత్వ కళాశాలల్లో ఇంటర్, డిగ్రీ పూర్తి చేసి 2009లో ఓయూలో పీజీ పూర్తి చేశారు. 2011లో ఓయూలో ఎంఎస్‌డబ్ల్యు, 2012లో బీఈడీ పూర్తి చేశారు. 2017లో పీహెచ్‌డీలో చేరారు. చిన్న నాటి నుంచే రాజకీయాలకు ఆకర్షితుడై విద్యార్థి నాయకుడిగా పనిచేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమకారుడిగా పోరాటాలు చేశారు. పాలమూరు యూనివర్సిటీ విద్యార్థి విభాగం అధ్యక్షుడిగా గతంలో పనిచేశారు.

**పద్మశ్రీ కూరెళ్ల అభినందన....** వికలాంగుల హక్కుల కోసం పనిచేశారు. ఉన్నత విద్యకై ఉస్మానియా యూనివర్సిటీకి వచ్చిన తరువాత ఓయూ తెలంగాణ ఉద్యమ నిర్మాణంలో సుదీర్ఘకాలం పాటు క్రియాశీలక పాత్ర పోషించారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్, ప్రొఫెసర్ కోదండరామ్‌తో కలిసి ఎన్నో ఉద్యమాలు చేశారు. అనేక సమస్యలపై నిరంతరం పోరాటం చేశారు. తన కాలు రెండు సార్లు విరిగినా మొక్కవోని ధైర్యంతో పోరాడాలు. ఈ క్రమంలో తనపై అనేక కేసులు బనాయించి పలుమార్లు బైండోవర్‌గా నిర్బంధించినా తన పోరాటం మాత్రం ఆపలేదు. తెలంగాణ కోసం ఓయూ వేదికగా జరిగిన అనేక పోరాటాల్లో పాల్గొన్నారు.

**వారి సహకారంతో...** ఉన్నత విద్యలో ఆర్థికంగా, మాటపూర్వకంగా వివిధ సహాయ సహకారాలు అందించిన వెల్లంకి గ్రామ మాజీ సర్పంచ్ ఎద్ల మహేందర్‌రెడ్డికి, రావిటి మల్లిఖార్జున్, మాజీ సర్పంచ్ కూరెళ్ల నరసింహాచారి, ఎద్ల నరేందర్‌రెడ్డి, ఈడెం శ్రీనివాస్, తూడి మురళీధర్, మాజీ సర్పంచ్ తాళ్లపల్లి సత్తిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, మాదూరి ప్రభాకర్‌రావులకు, స్నేహితులకు కృతజ్ఞతలు తెలిపారు. కుటుంబసభ్యులు, పద్మశ్రీ కూరెళ్ల విఠలాచార్య, ప్రొఫెసర్ బ్రహ్మానందం, రంజిత్, జేమ్స్, జగదీష్, మంత్రులు, ఎమ్మెల్యేలు, గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ సంఘాల నాయకులు, విద్యార్థులు అశోక్‌ను అభినందించారు.

## ప్రజల భద్రతే లక్ష్యం

### వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

### యాదాద్రి ట్రాఫిక్ సిఐ రవికుమార్



**ప్రజాపక్షం / యాదగిరిగుట్ట:** ప్రజల భద్రతే తమ లక్ష్యమని వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించి సురక్షితంగా గమ్యం చేరాలని యాదాద్రి ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ అన్నారు. శనివారం యాదగిరిగుట్ట పట్టణంలోని గుండ్లపల్లి వద్ద తన సిబ్బందితో కలిసి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. పలు ద్విచక్ర వాహనాలు, కార్లు ఇతర భారీ వాహానాలను ఆపి బ్రీత్ అనలైజర్ పరీక్షలు నిర్వహించి మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తున్న పలువురికి చలాన్ జనరేట్ చేసారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ రవికుమార్ మాట్లాడుతూ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదాద్రి దేవస్థానానికి వచ్చే భక్తులు, ప్రజలు తప్పకుండా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని కోరారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలను నడపవద్దని సూచించారు. ట్రాఫిక్ నిభందనలకు వ్యతిరేకంగా వాహానాలను నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా ద్విచక్ర వాహన దారులు విధిగా హెల్మెట్ పెట్టుకొని వాహనాలను నడిపించాలని ప్రయాణం సమయంలో డ్రైవర్ సెల్ఫోన్ మాట్లాడరాదని పేర్కొన్నారు. ఎక్కువ ప్రమాదాలు సెల్ఫోన్ మాట్లాడుతుండగానే జరుగుతున్నాయని అది వాహనదారులు గమనించాలని చెప్పారు. ద్విచక్ర వాహనంపై ముగ్గురు వ్యక్తులు కలిసి ప్రయాణం చేస్తుంటారని, అలా చేయడం చట్టవిరుద్ధద్ధమని అన్నారు. డ్రైవర్లు వాహనాల్లో కెపాసిటికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదని రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని సూచించారు. యాదాద్రి సర్కిల్ లో నిరంతరం తనిఖీలు ఉంటాయని ట్రాఫిక్ నిభందనలకు వ్యతిరేకంగా వాహానాలను నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ట్రాఫిక్ కానిస్టేబుల్స్ మాన్ సింగ్, శేక్ సలీమ్, నరేష్, శ్రీకాంత్, అబ్దుల్ కలామ్ ఆజాద్ తదితరులు వాహన తనిఖీలలో పాల్గొన్నారు.

## ప్రతిపక్షాలే లక్ష్యంగా బిజెపి దాడులను ఖండించండి

(మొదటి పేజీ తరువాయి)



స్వచ్ఛందంగా పనిచేసే సంస్థలైన, ఈడీ, ఐటి, సీబీఐలను తన సొంత ప్రయోజనాల కోసం వాడుకుంటుందని అన్నారు. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఎంత అవినీతి ఉన్నా, బీజేపీ నాయకులపై ఆరోపణలు వచ్చిన పట్టించుకోకుండా బీజేపీ యేతర రాష్ట్రాల్లో మాత్రం కక్ష పూరితంగా వ్యవహరిస్తూ ప్రతిపక్ష పార్టీల నాయకులను భయబ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. ఇందులో భాగంగానే ఢిల్లీ ముఖ్యమంత్రి కేజీవాల్‌తో పాటు, బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితలను అరెస్ట్ చేసిందని, మరో పక్క, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన బ్యాంకు అకౌంట్లను సీజ్ చేసిందాని, రాబోయే ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలను దెబ్బతీయాలని చూస్తుందని విమర్శించారు. బీజేపీ ప్రభుత్వ విధానాలను, ప్రజలు ప్రజాస్వామ్య వాదులు, ప్రతిపక్ష పార్టీలు, సమక్యంగా తిప్పి కొట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, మెతుకు అంజయ్య తదితరులు ఉన్నారు.

## మందుల వాడకంతోనే క్షయవ్యాధి నయం



**ప్రజాపక్షం / అనంతగిరి:** చికిత్స పూర్తి కాలం మొత్తం మందులు వాడటం ద్వారానే క్షయవ్యాధి నయమవుతుందని త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్‌వైజర్ విజయ్‌కుమార్ అన్నారు.శనివారం మండలంలోని చను పల్లి గ్రామపంచాయతీ కార్యాలయం నందు ఏసిఎఫ్ క్యాంపు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు, సాయంత్రం పూట జ్వరం, బరువు తగ్గడం,ఆకలి మందగించడం వంటి లక్షణాలు ఉన్నట్లయితే క్షయవ్యాధిగా అనుమానించి తెమడ పరీక్షను చేయించు కోవాలన్నారు.క్షయవ్యాధితో బాధపడుతున్న వారు చికిత్స తీసుకున్నన్ని రోజులు రూ.500లు పౌష్టికాహారం కోసం వారి వ్యక్తిగత బ్యాంకు ఖాతాలో జమచేయడం జరుగుతుందన్నారు.క్షయవ్యాధికి సంబంధించిన అన్నిరకాల పరీక్షలు మందులు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా లభిస్తాయని తెలియజేశారు.క్యాంపు కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి, ల్యాబ్ టెక్నీషియన్ మహేష్, సీనియర్ ట్రీట్మెంట్ సూపర్‌వైజర్ సుభాషిని,ల్యాబ్ సూపర్‌వైజర్ భార్గవి,ఏఎన్ఎం పద్మావతి, ఆశాలు, సుజాత,ఉమా పాల్గొన్నారు.

## రక్తదానం గొప్పది



**ప్రజాపక్షం / రామన్నపేట:** లయన్స్‌క్లబ్ రామన్నపేట ఆధ్వర్యంలో మేఘా రక్తదాన శిబిరాన్ని ప్రభుత్వ దవాఖానాలో శనివారం ఏర్పాటు చేశారు. అన్ని దానాల్లో కెల్లా రక్తదానం గొప్పదని 18 సంవత్సరాలు దాటిన వ్యక్తులు రక్తదానం చేసి ప్రమాద స్థితిలో ఉన్న వారి ప్రాణాలు కాపాడాలని చార్టర్ ప్రెసిడెంట్ కృష్ణారెడ్డి అన్నారు. కార్యక్రమంలో సంజీవరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, గాలయ్య, సూర్యనారాయణ, గోవర్ధనచారి, భాస్కర్‌రావు, గుత్తా నర్సిరెడ్డి, విజయనందం, సుందరం, మల్లయ్య, అనంతరెడ్డి, యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పది విద్యార్థుల ఫైటింగ్



**ప్రజాపక్షం / చింతపల్లి :** రోడ్డుపై రణరంగాన్ని సృష్టించారు పది విద్యార్థులు. ఖయ్యానికి కాలుదువ్వారు. పంతం నీదా.. నాదా సై అంటూ తొడగొట్టారు. గంటపాటు జరిగిన ఘర్షణ అంతా మండల కేంద్రంలోనే జరిగింది. విదార్థుల ఘర్షణ సినిమా ఫైటింగ్‌ను తలదన్నే రీతిలో ఉండడంతో ప్రజలు భయబ్రాంతులకు గురి అయ్యారు. మండల కేంద్రంలో శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన గణితశాస్త్రం పరీక్షకు విద్యార్థులు హాజరయి తిరిగి వెళ్లే క్రమంలో ఆటో ఎక్కుతుండగా విద్యార్థులకు మాటా మాటా పెరిగి ఘర్షణకు దారి తీసింది. చింతపల్లి ఎక్స్‌రోడ్ వద్దకు చేరుకున్న విద్యార్థులు మళ్ళీ ఘర్షణపడి ఒకరిపై ఒకరు పిడిగుద్దులు గుద్దుకొని భయానక వాతావరణాన్ని సృష్టించారు. స్థానికులు విషయాన్ని గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు రంగప్రవేశం చేసి విద్యార్థులను చెదరగొట్టడంతో గొడవ సద్దుమనిగింది.

## సైబర్ నేరాల పట్ల మహిళలు, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి



**ప్రజాపక్షం / సూర్యాపేట టౌన్:** సైబర్ నేరాల పట్ల మహిళలు, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, విద్యార్థుల రక్షణ చట్టాలు, విద్యా విధానాల సమస్యలను అధిగమించడం, సోషల్ మీడియా, ఇంటర్నెట్ సద్వినియోగం లాంటి అంశాలపై అవగాహన కలిగి ఉండాలని సూర్యాపేట టూటౌన్ ఎస్ఐ మహేంద్రనాథ్ అన్నారు. శనివారం పట్టణంలోని జయ పాఠశాలలో ఏర్పాటు చేసిన షీటీమ్, పోలీస్ కళా బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. సైబర్ నేరగాళ్ల వల్ల మోసాలకు గురి కావద్దని, వ్యక్తిగత వివరాలు, బ్యాంకు ఖాతా, ఏటిఎం కార్డు వివరాలు, ఓటిపి వివరాలకు ఇతరులకు తెలపవద్దని అన్నారు. ఏదైనా సమస్యలుంటే 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జయ విద్యా సంస్థల డైరెక్టర్లు ఏలే వేణుగోపాల్, షీటీమ్ ఎస్ఐ ప్రవీణ్‌కుమార్, జిల్లా పద్మ, బింగి జ్యోతి, జాఫర్, యల్లారెడ్డి, శివరాం, యల్లయ్య, గోపీచారి, కృష్ణ, గురులింగం, నాగార్జున ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీలు రైతులకు చేదోడుగా ఉండాలి

### అదనపు రెవెన్యూ కలెక్టర్ పి.బెన్ షాలోమ్



**ప్రజాపక్షం / యాదాద్రి కలెక్టరేట్:** వ్యవసాయ మార్కెట్ కమిటీలు రైతులకు నేస్తంగా ఉండి చేదోడుగా నిలవాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్ అన్నారు. శనివారం వారు తన ఛాంబర్‌లో జిల్లా మార్కెటింగ్ అధికారి సబిత, సివిల్ సప్లయ్ జిల్లా మేనేజరు గోపీకృష్ణ, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాసరెడ్డి, మార్కెట్ కమిటీల సెక్రటరీలతో సమావేశం నిర్వహించి మార్కెట్ కమిటీలు చేపడుతున్న కార్యక్రమాలను పరిశీలించారు. సమావేశంలో జిల్లాలో ఉన్న మార్కెట్ కమిటీ సెక్రెటరీలు ఉన్నారు.

## రజక సంఘం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



**ప్రజాపక్షం / బొమ్మల రామారం :** రజక సంఘం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని మండల రజక సంఘం నాయకులు తునికి మహేష్ అన్నారు. రజక సంఘం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు శనివారం యాదగిరిగుట్ట బీర్ల నివాసంలో వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూపల్లి శ్రీకాంత్, జూపల్లి చంద్రమౌళి, ఆ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ ఆశయాలను సాధించాలి



ప్రజాపక్షం / మోత్కూర్: అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో శనివారం మున్సిపాలిటీ కేంద్రంలో స్థానిక కేఆర్ భవన్లో భగత్ సింగ్ 93వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు, అభిమానులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కోశాధికారి మొగుళ్ల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ మన దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో యువత పాత్ర, ప్రధానమైందని అన్నారు. యువతరం ప్రగతిశీల అభ్యుదయ భావాలను దేశభక్తి, లౌకిక ప్రజాస్వామిక ఆలోచనలను, నైతిక విలువలను మానవత్వాన్ని, నెలకొల్పడానికి అఖిల భారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి నారమళ్ళ ప్రదీప్, జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రశాంత్, చిప్పలపల్లి చేనేత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు పాసి కంటి లక్ష్మీ నరసయ్య, సిపిఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, పట్టణ కార్యదర్శి పుల్కరం మల్లేష్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు బుసిపాక నరసింహ, గీతా పనివారాల సంఘం జిల్లా అధ్యక్షులు చాపల అంజయ్య, గొలుసుల యాదగిరి, పోచం కన్నయ్య, ఎండి పాషా, పి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## సంస్థాన్ నారాయణపురం :



మండల కేంద్రంలో షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల 93వ వర్ధంతి సందర్భంగా భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్ మాట్లాడుతూ నేటి యువత భగత్ సింగ్ కలలుగన్న సమ సమాజ స్వప్నం కోసం యువత సమరశీల పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు చిలువేరు అంజయ్య, కొండూరు వెంకటేష్, ముత్యాలఅంజయ్య, పల్లె మల్లారెడ్డి, ఈద మల్లయ్య, గడ్డం యాదగిరి, సింగంపంగా రమేష్, పందుల యాదగిరి, భీమనపల్లి గాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## భూదాన్ పోచంపల్లి :




భగత్ సింగ్ స్ఫూర్తితో యువత కదంతొక్కాలని మతోన్మాద వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని సిపిఎం మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి అన్నారు. శనివారం పోచంపల్లి పార్టీ కార్యాలయంలో భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు అంజలి ఘటించారు. నాయకులు చంద్రారెడ్డి, విష్ణు, మధు, జగన్, సాయి, అలి, పరమేష్, శివకుమార్, యాదగిరి పాల్గొన్నారు.

## కోదాడ:

స్వాతంత్ర్యోద్యమంలో తమ ప్రాణాలను అర్పించిన విప్లవీరులైన భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల ఆశయాలను సాధించాలని టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆర్.రామనర్సయ్య అన్నారు. శనివారం పట్టణంలోని కెఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్), ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యూ) ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి సభలో ఆయన మాట్లాడారు. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల




పోరాట స్ఫూర్తితో దేశంలో రోజురోజుకు పెరుగుతున్న మతోన్మాద ఫాసిస్ట్ విధానాలకు,కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా యువత పోరాడాలని పిలుపునిచ్చారు. పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.రవి, కెఆర్ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నాగులు మాట్లాడుతూ విద్యార్థులు స్వాతంత్రో ద్యమం కోసం తమ ప్రాణాలర్పించిన భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ ల చరిత్రను తెలుసుకుని వారి స్ఫూర్తితో సమాజంలో జరుగుతున్న అసమాన తలపై చైతన్యవంతులై ప్రశ్నించేతత్వాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.కళాశాల ముఖద్వారంలోని భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో చందర్‌రావు,అధ్యాపకులు సైదులు, పిడిఎస్‌యూ,పివైఎల్ నాయకులు వీరబాబు, మహేష్, నవీన్, రమ్య, రేణుక, జ్యోతి, సంధ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## కోదాడ వామపక్ష రైతుసంఘాల ఆధ్వర్యంలో:



పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్డులో భగత్‌సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి శనివారం వామపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మేదరమెట్ల వెంకటేశ్వరరావు,కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి దొడ్డా వెంకటయ్య, ఏఐకెఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వక్కవంతుల నరసింహారావులు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన భగత్‌సింగ్ స్ఫూర్తితో ఢిల్లీలో జరుగుతున్న రైతాంగ ఉద్యమానికి మద్దతుగా నిలవాలని యావత్తు ప్రజానీకానికి, రైతాంగానికి విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వ రైతాంగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, మతో న్మాద బిజెపి మోడీకి వ్యతిరేకంగా ఉద్యమించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ రైతు ఉద్యమంలో చనిపోయిన రైతులకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడాలన్నారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు ముత్యాలు, ఉదయగిరి, బొల్లు ప్రసాద్, నాగుల్‌మీరా,మరియన్న, నర్సిరెడ్డి, బానోతు నాగేశ్వరరావు, తమ్మినేని రమేష్ పాల్గొన్నారు.

## సూర్యాపేట:




భగత్ సింగ్ స్ఫూర్తితో సమస్యలపై ప్రతి ఒక్కరు ఉద్యమించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ అన్నారు. శనివారం భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా సిద్ధార్థ డిగ్రీ కళాశాలలో వర్ధంతి కార్యక్రమం నిర్వహించిన అనంతరం మాట్లాడారు. భగత్ సింగ్ గొప్ప విప్లవకారుడు మాత్రమే కాదని, గొప్ప అధ్యయనశీలి అని కొనియాడారు. 23 సంవత్సరాల వయసులోనే దేశ స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాన్ని తృణంగా ఇచ్చాడన్నారు. ఆయన రచనలను ఆయన చరిత్రను ప్రతి ఒక్కరు అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అసమానతలపై తిరుగుబాటు చేసిన భగత్‌సింగ్ స్ఫూర్తితో నేడు సమాజంలో జరుగుతున్న కుల, మత ప్రాంతీయ బేధాలపై ప్రజలు తిరుగుబాటు చేయాలన్నారు. బిజెపి ప్రభుత్వం మహనీయుల చరిత్రను పాఠ్యాంశాల్లో తొలగిస్తుందని, భగత్‌సింగ్ చరిత్రను పాఠ్యాంశాలుగా ప్రతి తరగతిలో పొందు పర్చాలన్నారు. గల్లి స్థాయిలో కూడా త్యాగం చేయని వారిని ఢిల్లీ స్థాయిలో ప్రభుత్వాలు కొనియాడుతున్నా యని, గొప్ప దేశభక్తుడు, స్వాతంత్ర్యసమర యోధుడు, విప్లవకారుడైన భగత్ సింగ్ జయంతి, వర్ధంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించకపోవడం సరైందికాదన్నారు. విద్యార్థులు భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యా రంగ సమస్యల పట్ల ఉద్యమించాలన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు అక్కినపల్లి వినయ్, తాళ్ల వినయ్, తండా రమేష్, మల్లికార్జున్, గోపి, మంజునాథ్, నరేష్, త్రివేణి, భార్గవి, సౌజన్య, అనూష తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ :



స్వాతంత్ర్య ఉద్యమంలో అమరులు చేసిన త్యాగాలను పాలకులు విస్మరిస్తున్నారని ఏఐవైఎఫ్ డివిజన్ ఇన్‌చార్జి ధీరావత్ లింగానాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆ సంఘం ఆధ్వర్యంలో శనివారం బీసీ కళాశాల వసతిగృహంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ 93వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాటి బ్రిటిష్ పాలకులు కమ్యూనిస్టు, కార్మిక ఉద్యమాన్ని అణచడానికి ప్రజాభద్రత బిల్లును, పారిశ్రామిక సంపద సభ్యులను తీసుకొచ్చారన్నారు. బ్రిటిష్ దుర్మార్గపు పాలనలో చిక్కుకున్న భారతదేశానికి విముక్తి కలిగించేలా దేశ ప్రజల్లో విప్లవస్ఫూర్తిని నింపిన గొప్ప నాయకుడు భగత్‌సింగ్ అని కొనియాడారు. ప్రభుత్వాలు వారి ఆశయాలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యాయన్నారు. నిరుద్యోగ సమస్య పెరిగిపోతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడని వాపోయారు. ఖాళీగా ఉన్న పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘ నాయకులు జిల్లా యాదగిరి, వల్లపట్ల వెంకన్న, యశ్వంత్, రవి, గోపి, శంకర్, బాలాజీ, మధు, శివ, సాయి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ :



భారతదేశాన్ని పరిపాలిస్తున్న బిజెపి స్వాతంత్రోద్యమ చరిత్రను వక్రీకరించి, నాటి వీర యోధులపై తప్పుడు ప్రచారం చేస్తుందని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశం ఆరోపించారు. భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్ గురు వర్ధంతి సందర్భంగా చౌటుప్పల్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. అనంతరం భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో అతి చిన్న వయసులోనే ఉరికంబాలను ముద్దాడిన వీర యోధులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌లని కొనియాడారు. ఎంతోమంది వీరుల త్యాగాలతో పునీతమైన భారతదేశాన్ని బిజెపి అవమానిస్తుందని అన్నారు. పాఠ్యపుస్తకాలలో సైతం మతోన్మాదపు పోకడలను ప్రచరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో నియంతృత్వపు, ఫాసిస్టు విధానాలను మోడీ ప్రభుత్వం అవలంబిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోని యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించకుండా యువశక్తిని నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. లౌకిక భారతంలో మతోన్మాదుల ఆగడాలకు అడ్డుకట్ట వేసినప్పుడే భగత్ సింగ్‌కు నిజమైన నివాళి అర్పించినట్లు అవుతుందని స్పష్టం చేశారు. యువత మతోన్మాదపు చర్యలను ఖండించాలని పిలుపునిచ్చారు. సిపిఎం మున్సిపల్ కార్యదర్శి బండారు నరసింహ, డివైఎఫ్ఐ మున్సిపల్ అధ్యక్షులు దేప రాజు, ప్రధాన కార్యదర్శి ఎండి.ఖయ్యూం, ఎస్ఎఫ్ఐ మున్సిపల్ అధ్యక్షులు సాతిరి మనోజ్ కుమార్, కార్యదర్శి దాసరి ప్రకాష్, నాయకులు యానాల రాజశేఖర్ రెడ్డి, ఎండి. కా సిం, మోగుదాల గణేష్, పల్లె శివకుమార్, కిరణ్ నాయక్, మహేష్, మధు, అజాం, ఫరాన్ తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట :




భారతదేశ స్వతంత్ర ఉద్యమంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వీరోచిత పోరాటం చేసిన విప్లవ వీరులు భగత్ సింగ్,రాజ్ గురు,సుగ్ దేవులు భారత విప్లవ వేగుచుక్కలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లెం కృష్ణ,ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పేరబోయిన మహేందర్ అన్నారు. 93వ వర్ధంతి సభ యాదగిరి గుట్ట సిపిఐ కార్యాలయంలో అఖిలభారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్)ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు,సుఖ్ దేవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు సంయుక్తంగా మాట్లాడుతూ దేశం కోసం 23 సంవత్సరాల వయసులోనే స్వేచ్ఛ స్వాతంత్రం కోసం ఉరికొయ్యలను చిరునవ్వుతో స్వీకరించిన విప్లవ వీరులు భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ మరణించి 93 సంవత్సరాలు గడుస్తున్నా తరాలు మారుతున్న యువతకు ఆదర్శంగా నిలిచారని కులాలు మతాలు జాతులు వేరైనా యావత్ భారత యువతకు ఆత్మీయులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు, మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ పేరబోయిన పెంటయ్య, సిపిఐ మండల కార్యదర్శి కల్లపల్లి మహేందర్, మండల కార్యవర్గ సభ్యులు పేరబోయిన బంగారు, ఏఐవైఎఫ్ నాయకులు కంబాల వెంకటేష్, తోటకూర శేఖర్, పాకలపాటి రాజు, ఒంటెద్దు సంజీవ, కంబాల సత్యం, వల్లాల నరసింహ, కోలా హరీష్, పేరబోయిన మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట సిపిఎం ఆధ్వర్యంలో :



దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీని మోడి ప్రభుత్వం కొనసాగిస్తుందని, మోడి ప్రభుత్వం నిరంకుశ విధానాలను ఎండగట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల వేళ దేశంలో ప్రతిపక్ష పార్టీలపై జరుగుతున్న దాడులను, అరెస్టులను నిరసిస్తూ సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం జిల్లా కేంద్రంలోని నల్లాల బావి సెంటర్‌లో కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దగ్ధం చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో ప్రతిపక్ష పార్టీల నాయకులపై ఈడి, సిబిఐ ల పేరుతో దాడులు కొనసాగించడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. మోడి ప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశ వైఖరికి వ్యతిరేకంగా ఏర్పడ్డ ఇండియా కూటమిని విచ్చిన్నం చేయడం కోసం ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. తమసొంత పార్టీలో అనేక అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న వారిపై విచారణ జరపకుండా కుట్రపూరితంగా ప్రతిపక్ష పార్టీలపై ఇలాంటి దాడులు చేయడం, అరెస్టులు చేయడం హేయమైన చర్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు ఎలుగూరి గోవింద్, జె.నర్సింహారావు, దేవరం వెంకటరెడ్డి, చందా చంద్రయ్య, చినపంగి నర్సయ్య, దనియాకుల శ్రీకాంత్, వజ్జె శ్రీనివాస్, సాయికుమార్, దేశిరెడ్డి స్టాలిన్‌రెడ్డి, జూలకంటి విజయలక్ష్మి, పిండిగ నాగమణి, బచ్చలకూర స్వరాజ్యం, వెంకన్న, మామిడి సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి శుద్ధి కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

**ప్రజాపక్షం/సూర్యాపేటకలెక్టరేట్:** తాగునీటి శుద్ధికేంద్రాన్ని శనివారం ఇమాంపేటలో జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు పరిశీలించారు. తాగునీటి సరఫరాల జరుగుతున్న తీరును ఏఈ జనార్దన్‌ను అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు.సూర్యాపేట జిల్లాలోని చందుపట్ల, చిల్పకుంట్ల, ఇమాంపేట ద్వారా సరఫరా అవుతున్న త్రాగునీటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్లాంట్ నందు గ్రిడ్ డిఈ రాజేందర్ అందుబాటులో లేకపోవడం వలన కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తాగునీటి సమస్యల నివారణ కొరకు కమిటీలు ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. త్రాగునీటి సమస్యల నివారణ కొరకు ప్రతి మండలం, మున్సిపాలిటికి ఒక్కటి చొప్పున జిల్లా అధికారులతో కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కమిటీ ఆయా గ్రామాలలో పర్యటించి తాగునీటి తీవ్రతను గుర్తించి ఎప్పటికప్పుడు నివేదికలు అందిస్తారని కలెక్టర్ తెలిపారు. సంబంధిత కమిటీ సభ్యులతో ఆర్డీవోలు వారంలో రెండు సార్లు సమీక్ష సమావేశం నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి గురువారం



జిల్లా స్థాయిలో సమావేశం ఉంటుందని తెలిపారు. పాలేరు నుండి చందుపట్ల, చిల్పకుంట్ల ద్వారా తాగునీటి సరఫరా మున్సిపాలిటీలకు, మండలాలు సరఫరా సజావుగా జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

## గుడిబండలా టెట్ నోటిఫికేషన్



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన టీచర్ ఎలిజిబులిటి టెస్ట్ (టెట్) నోటిఫికేషన్ పరీక్ష ఫీజు నిరుద్యోగుల పాలిట గుదిబండలా మారిందని తెలంగాణ జాగృతి నియోజకవర్గ మాజీ స్టూడెంట్ కన్వీనర్ కర్ణకంటి రజినికాంత్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇంతవరకు గత ప్రభుత్వం ఒక పేపర్‌కు 1000 రూపాయల పరీక్ష ఫీజును వసూలు చేసిన దాఖలాలు లేవని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం టెట్ పరీక్షకు రూ. 1000ని వసూలు చేయడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం టెట్ నోటిఫికేషన్‌ను ఆదాయ వనరుగా మార్చుకోవాలని చూస్తుందని అన్నారు. పరీక్ష ఫీజును ప్రభుత్వం తగ్గించాలని లేని యెడల రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నిరుద్యోగ యువత ప్రభుత్వానికి గుణపాఠం చెబుతారని అన్నారు.

## సర్వేనెం.238లో నిర్మాణాలు చేపడితే చర్యలు

**ప్రజాపక్షం/మోతె:** మండల కేంద్రంలోని సర్వేనెంబర్ 238లో ప్రభుత్వభూమిలో నిర్మాణాలు చేపడితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని మండల తహసీల్దార్, సంఘమిత్ర ఆర్‌ఐ అజయ్‌కుమార్,మన్సూర్‌అలీలు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వనెం.238లో ఐదెకరాల 31 కుంటల నందు రెండు పడక గదులకు కేటాయించడంతో పాటు ఇట్టి భూమిలో 61 డబుల్‌బెడ్ రూం ఇండ్లను లబ్దిదారులకు గతంలో పంపిణీ చేయడం జరిగిందన్నారు.అట్టి ఇండ్ల నిర్మాణములలో లబ్దిదారులు వారి ఇంటి చుట్టుపక్కల భాగములలో ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్రమించి ఏమైనా గదుల నిర్మాణం, ఇతర కట్టడములు, ఆక్రమణ చేసిన యెడల అట్టి నిర్మాణములు తొలగించడం జరుగుతుందన్నారు.ఇట్టి రెండపడక గదుల ఖాళీ ప్లాట్ల




యందు ఎవరైనా ఎటువంటి నిర్మాణాలు,కంచె వంటి ఆక్రమణలు చేపడితే చట్ట ప్రకారం సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకుంటామన్నారు. రెండు పడక గదుల నిర్మాణంలో ఎటువంటి ఆక్రమణలు,నిర్మాణాలు చేపట్టవద్దని హెచ్చరిక బ్యానర్ ద్వారా గ్రామప్రజలకు తెలియజేశారు.

## విలేకరి పీఠం వెంకటేష్ మృతి బాధాకరం

**ప్రజాపక్షం/చింతపల్లి :** గుండెపోటుతో అకాల మరణం చెందిన విలేకరి పీఠం వెంకటేష్ మృతి బాధాకరమని మునుగోడు మాజీ ఎంఎల్‌ఎ ఉజ్జిని యాదగిరిరావు, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి అన్నారు. శనివారం వారు వెంకటేష్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుబూతిని తెలిపారు. వారు మాట్లాడుతూ వెంకటేష్ గత కొన్ని సంవత్సరాలనుండి జర్నలిజం వృత్తిలో ఉంటూ ఎన్నో ప్రజా సమస్యలను వెలిక్కి తీసి ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారన్నారు. వెంకటేష్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు. అదే విధంగా బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి, ఎంపిపి కొండూరి భవానిపవన్‌కుమార్, కాంగ్రెస్, సిపిఐ, ఎంఆర్‌పిఎస్ నాయకులు అంగిరేకుల నాగభూషణం, పోలె వెంకటయ్య, వింజమూరి కృష్ణయ్య, ఎర్ర జగన్, జర్నలిస్టులు తదితరులు మృతదేహానికి నివాళులు అర్పించారు.

## బార్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శిగా ఎన్నికైన వీరయ్య



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** స్థానిక బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైనా జక్కుల వీరయ్యయాదవ్‌ను పట్టణానికి చెందిన పలువురు యువకులు శాలువా,పూలమాలలతో శనివారం సన్మానించడం జరిగింది.కార్యక్రమంలో అశోక్‌యాదవ్, శివయాదవ్,గుండ్ల రాజేష్, షేక్ ముస్తఫా, గద్దం పర్వతాలు, వెంకట్, కోటి పాల్గొన్నారు.

## సంజీవరెడ్డి నాయకత్వంలోనే ఐఎన్‌టియుసికి గుర్తింపు

**ప్రజాపక్షం/ నల్లగొండ:** డాక్టర్ సంజీవరెడ్డి నాయకత్వంలోనే కాంగ్రెస్ పార్టీ అనుబంధ సం(ఐ ఎన్ టి యు సి) కొనసాగుతుందని, ఆయన నేతృత్వంలోనే జిల్లా కమిటీలకు గుర్తింపు ఉందని ఐ ఎన్ టి యు సి సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి సోమన్న, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి మొయినుద్దీన్ తెలిపారు. శనివారం నల్లగొండలోని ఐఎన్టీయూసీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఏఐసిసి ఆదేశాల మేరకు రాష్ట్రంలో సంజీవరెడ్డి నాయకత్వంలో ఐఎన్టీయూసీ పనిచేస్తుందని తెలిపారు.ఇటీవల ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షుడిగా వద్దబోయిన సైదులును ప్రకటించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఐ ఎన్ టి యుసితో అతనికి ఎలాంటి సంబంధం లేదని, అతన్ని గుర్తించదని స్పష్టం చేశారు. మురహరి



కమిటీ కూడా ఫేక్ కమిటీ అని, ఇలాంటి ఫేక్ కమిటీలపై జిల్లా ఎస్పీకి, డీఎస్పీకి ఫిర్యాదు చేయనున్నట్లు వెల్లడించారు.డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్ పై ఐ ఎన్ టి యు సి పేరుతో చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. స్థాయికి మించి వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.కార్మికులు,అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఐఎన్టియుసి పని చేస్తుందని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఐ ఎన్ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకిశాల వెంకన్న, స్టేట్ కౌన్సిల్ నెంబర్ నూకపంగ నాగయ్య, చీఫ్ వైస్ ప్రెసిడెంట్ జమాలుద్దీన్,పరికవెంకటేశ్వర్లు, షరీఫ్, నర్సింహారెడ్డి ,శంబిరెడ్డి, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి వినతి

**ప్రజాపక్షం/సూర్యాపేట:** మీడియా రంగాన్ని కేంద్ర ప్రభుత్వం నానాటికి నిర్వీర్యం చేస్తున్నదని, జర్నలిస్టుల పట్ల కేంద్రం అనుసరిస్తున్న మొండి వైఖరిని విడనాడాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (ఐజెయు అనుబంధం) ఆధ్వర్యంలో శనివారం జర్నలిస్టు షాహిద్ భగత్‌సింగ్, శివరాం, రాజగురు, సుఖదేవ్ థాపర్ ల అమరత్వం పొందిన సందర్భంగా వారి వర్ధంతిని పురస్కరించుకుని నిరసన కార్యక్రమాలు, డిమాండ్స్‌డే నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్‌రోడ్డులో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమ విషయంలో కేంద్రం ద్వంద వైఖరిని ప్రదర్శిస్తుందని ఆరోపించారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉన్న జర్నలిస్టులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సామాన్యులు, పేద ప్రజల పట్ల అనేక కథనాలు రాసి సమస్యలను పరిష్కరించడంలో సాయం అందిస్తున్న జర్నలిస్టులు నిత్యం సమస్యల సుడిగుండంలో కాలిపోతున్నారని వాపోయారు. బ్రిటిష్ పాలన



నుండి దాస్య, శృంఖలాలను తెంచి దేశానికి స్వచ్ఛ, స్వాతంత్ర్యాలు అందించాలనే తపన, కసితో తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా భావించి బ్రిటిష్ అధికారులను ఎదురించి పార్లమెంట్‌లోనే బాంబులు వేసి,ప్రాణాలను బలిపెట్టి అసువులు బాసి అమరత్వం పొందిన వారిని ఏనాటి మరువలేనిదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే, ఐజెయు జిల్లా ప్రధాన కార్యదర్శి బంధు కృష్ణ, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు బత్తుల మల్లిఖార్జున్, ప్రధాన కార్యదర్శి రెబ్బ విజయ్‌కుమార్, నాయకులు దేవరశెట్టి వేణుమాదవ్, వల్లపట్ల రవీందర్, ఉయ్యాల నర్సయ్య, పల్లె మనిబాబు తదితరులు పాల్గొన్నారు.

## వాసంతి హాస్పటల్‌ను తనిఖీచేసి సీజ్ చేసిన డిఎంహెచ్‌ఓ

**ప్రజాపక్షం/కోదాడ:** పట్టణంలోని వాసంతి ఆర్థోపేడిక్ హాస్పటల్‌లో అనుమతి లేకుండా నడుపుతున్న దయాగ్నస్టిక్ సెంటర్, ఎక్సరే సెంటర్, ఫిజియోథెరపి సెంటర్‌ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటాచలం ఆకస్మికంగా తనిఖీచేసి సీజ్ చేశారు.ఈ ఆసుపత్రి నిర్వాహకుడు డాక్టర్ సిఎం చంద్రమోహన్ తన హాస్పటల్ లైసన్స్ రెన్యువల్ చేసుకోకుండా గత ఏడాది నుండి ప్రభుత్వ అనుమతి లేకుండా నిర్వహిస్తున్నాడని తెలిపారు. ఈ హాస్పటల్‌కు గత సెప్టెంబర్‌లో, మార్చి15న సంజాయిషీ నోటీసులు ఇచ్చినప్పటికిని లెక్కచేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ హాస్పటల్ నిర్వహిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వైద్యశాలకు హెచ్చరికగా మూడు రోజులు సమయం ఇచ్చి హాస్పటల్ రెన్యువల్ చేసుకోవాలని ఆదేశించామన్నారు. గడువులోగా రెన్యువల్ చేసుకోనట్లయితే తిరిగి హాస్పటల్‌ను సీజ్ చేయనున్నట్లు తెలిపారు.పట్టణంలో ఏవైనా అనధికారంగా నిర్వహిస్తున్న ప్రైవేట్ ఆసుపత్రులు, దయాగ్నిస్టిక్ సెంటర్లు నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ఆసుపత్రులు స్థాయికి మించి వైద్యం చేస్తున్న ఆసుపత్రుల వైద్యులపై కఠినమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

## కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

**ప్రజాపక్షం/సూర్యాపేటరూరల్:** మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి దేవాలయంలో శనివారం నాల్గవ రోజు భక్తి శ్రద్ధలతో బ్రహ్మోత్సవాలు కొనసాగాయి. యజ్ఞాచార్యులు మరింగంటి వరదాచార్యుల ఆధ్వర్యంలో నూత్తందారిచా త్తుమర్రె, విశ్వక్సేనపూజ, పుణ్యావాచనం, రుత్విక్కరణం, అంకురారోపణ, హోమం, ధ్వజా అవరోహణం, బలిహరణం, గరుడ ముద్ద,బేరిపూజ, దేవతాహ్వానం,హోమం,పూర్ణాహుతి,నిత్య పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు.కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రాజబాబురెడ్డి, వంశపారంపర్య ధర్మకర్త ఉమ్మెంతల ముడుంబై రఘువరన్ ఆచార్యులు, ధరూరి రాఘవాచార్యులు,గోమఠం రాఘవాచార్యులు, సభ్యులు చెరుకుపల్లి కృష్ణయ్య, మంగపండ్ల మల్లిఖార్జున్,కుమ్మరికుంట్ల జానయ్య, చెరుకుపల్లి సైదమ్మ, గంపల శంకర్ పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి చెక్కు పంపిణీ చేసిన వైస్ ఎంపిపి

**ప్రజాపక్షం/మునగాల:** సిఎం సహాయనిధి ద్వారా మంజూరైన 25వేల రూపాయల వైస్ ఎంపిపి కొలిశెట్టి బుచ్చిపాపయ్య బాధితులకు అందజేశారు. శనివారం మండల కేంద్రానికి చెందిన రాయల శేషయ్య అనారోగ్య కారణాల వల్ల ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందాడు. ఈ సమాచారాన్ని కోదాడ ఎంఎల్‌ఎ పద్మావతి రెడ్డి తెలియపర్చగా సిఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోమని చెప్పగా 25వేల రూపాయలను మంజూరు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నిరుపేద ప్రజలకు వరంలా మారాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కాసర్ల కోటేశ్వరరావు, వేనేపల్లి వీరబాబు తదితరులున్నారు.

## ముమ్మరంగా తనిఖీలు

**ప్రజాపక్షం/మునగాల:** త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో వాహనాలలో డబ్బు, మద్యం, బంగారం వంటివి తరలించవద్దని, సరైన ఆధారాలుంటే తీసుకెళ్లాలని మునగాల సిఐ రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం మండల కేంద్రంలోని గవర్నమెంట్ ఆసుపత్రి వద్ద వాహనాలను తనిఖీ చేపట్టారు. ఈసందర్భంగా వాహనదారులనుద్దేశించి సిఐ మాట్లాడుతూ 50వేలకు మించి డబ్బులను తరలించవద్దని, ఎక్కువగా ఉంటే వాటికి సరైన పత్రాలు చూపి తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మునగాల ఎస్‌ఐ బైరెడ్డి అంజిరెడ్డి, సిఆర్‌పిఎఫ్ కేంద్ర బలగాలు, స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

## సీడ్స్ కార్పోరేషన్ చైర్మన్‌కు సన్మానం

**ప్రజాపక్షం/మునగాల:** తెలంగాణ రాష్ట్ర సీడ్స్ కార్పోరేషన్ చైర్మన్‌గా ఎన్నికైన కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు సుంకెట అన్వేష్‌రెడ్డిని కిసాన్ కాంగ్రెస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చు అశోక్ శనివారం గాంధీభవన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హాయంలోనే ప్రతి ఒక్కరికి పదవులు దక్కుతాయని అన్నారు. అన్వేష్‌రెడ్డి మరెన్నో పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. ఆయన వెంట దొండపాటి ఆదిరెడ్డి, ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఇంటి నివేశన స్థలాలు పట్టాలు ఇవ్వాలి



**ప్రజాపక్షం / భువనగిరి రూరల్:** భువనగిరి పట్టణం, హన్మాపురం నిరుపేదలకు ఇంటి నివేశన స్థలాలు పట్టాలు ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ డిమాండ్ చేశారు. భువనగిరి స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని క్యాంపు కార్యాలయంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణ, మండల కౌన్సిల్‌లు ఉమ్మడిగా కలిశారు. భువనగిరి పట్టణంలో గత రెండు సంవత్సరాలుగా నివేసిన స్థలాలు కొత్త ఇల్లు నిర్మించి ఇవ్వాలని తెలిపారు. నిరుపేదలు అర్జీలు పెట్టుకున్నారు. సుమారు రెండువేల మంది భువనగిరి పట్టణంలో నివాసాలు లేని వారు కిరాయి ఇంటిలో ఉంటున్నారు. ఇతరత్రా కూలీ పనులు చేసుకుంటున్నారు. అలాగే భువనగిరి సమీపంలోని హన్మాపురం ప్రభుత్వ భూమి 76 ఎకరాలు ఖాళీగా ఉన్నది రెవెన్యూ రికార్డులో కూడా ఖాళీ స్థలంగా రికార్డులో నమోదయింది. ఇట్టి ప్రభుత్వ భూములు హనుమాపురం భువనగిరి నిరుపేదలకు ఇంటి నివేశన స్థలాలు ఇవ్వాలని కోరారు. వెంటనే ఇట్టి భూమిలో కబ్జా చేసిన వారికి అలాగే అర్జీలు పెట్టుకున్న వారందరికీ 150 గజాల చొప్పున ఇవ్వాలని ఎమ్మెల్యేకి విజ్ఞప్తి చేశాం. ఎమ్మెల్యేని కలిసిన సిపిఐ ప్రతినిధి బృందంలో సిపిఐ భువనగిరి పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు వస్తువుల అభిలాష్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి లక్ష్మయ్య, సిపిఐ భువనగిరి మండల కౌన్సిల్ సభ్యులు కోట శంకర్, పట్టణ సహాయ కార్యదర్శి చింతల మల్లేశం, సివిల్ సప్లై హమాలీ సంఘం నాయకులు చొప్పరి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోపాటు శాస్త్ర సాంకేతిక రంగాల్లో ముందుండాలి

**ప్రజాపక్షం / బీబీనగర్ :** విద్యార్థినీ విద్యార్థులు విద్యతో పాటు శాస్త్ర సాంకేతిక రంగాల్లో ముందుండాలని. సాయి సంతోష్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ ఈసారపు అచ్చయ్య గౌడ్ తెలిపారు. శనివారం పాఠశాలలో ఇంగ్లీష్ భాషా పరిజ్ఞానంపై మరియు సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి బాగా చదువుకొని పాఠశాలకు కన్న తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. అనంతరం వివిధ అంశాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఈసారపు సంతోష, పి.స్వామి, కే.శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి కిసాన్ మోర్చా అధికార ప్రతినిధిగా సుభాష్

**ప్రజాపక్షం / ఆలేరు :** యాదాద్రి భువనగిరి జిల్లా కిసాన్ మోర్చా అధికార ప్రతినిధిగా ఆలేరు పట్టణానికి చెందిన బందెల సుభాష్ శనివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు రాజేందర్ రెడ్డి వారికి నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాసం వెంకటేశ్వర్లు, ఉట్కూరి అశోక్, శివకుమార్, అచ్చయ్య, కృష్ణ, తునికి దశరథ, ఐడియా శ్రీనివాస్, పట్టణ కమిటీ అధ్యక్షులు గంగేష్, సీనియర్ నాయకులు, పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఎండిపోయిన పంటలను పరిశీలించిన బిజెపి నాయకులు



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్:** భువనగిరి మండలం హన్మపురం గ్రామంలో బీజేపీ మండల శాఖ అధ్వర్యంలో ఎండిపోయిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా బీజేపీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం మన రాష్ట్రంలో అమలు జరిగి ఉంటే ఇలా నష్టపోయినప్పుడు రైతులకు ఆసరాగా నిలిచేదని అన్నారు. ఫసల్ బీమా పథకం తెలంగాణ రాష్ట్రంలో జరిగితే నరేంద్ర మోడీకి ఎక్కడ మంచి పేరు వస్తుందో అని ఇంతకుముందుకున్న ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం కావాలనే తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయకుండా నిర్లక్ష్యం వహించిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల శాఖ అధ్యక్షులు చీర్క సురేశ్ రెడ్డి, కిసాన్ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి యేనం శివ కుమార్, కిసాన్ మోర్చజిల్లా అధ్యక్షులు పకిర్ రాజేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు జెనాపెల్లి శ్యామ్ సుందర్ రెడ్డి, పట్నం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి నాగు వినోద్ కుమార్, నాయకులు రత్నపురం బలరాం, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు పడమటి మాణిక్యం రెడ్డి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బూరుగు మణికంఠ గౌడ్ పాల్గొన్నారు.

# బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా రాజు నియామకం

**ప్రజాపక్షం / భువనగిరి రూరల్:** భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా వల్లస్ రాజు నియామకమయ్యారు. శనివారం భువనగిరిలో బిజెపి పార్టీ కార్యాలయంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ రాజుకు నియామక పత్రాన్ని అందజేశారు. తన నియామకానికి సహకరించిన భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణ రెడ్డి, రాష్ట్ర కిసాన్ మోర్చ ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఫకీర్ రాజెందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు, పార్టీ సిద్ధాంతాలను గౌరవిస్తూ, నియమ నిబంధనలు పాటిస్తూ, పార్టీ ఎదుగుదలకు నావంతు కృషి చేస్తానని తెలియపరుస్తూ, రాష్ట్ర జిల్లా మండల స్థాయి నాయకులకు ప్రత్యేక ధన్యవాదముల తెలిపారు.

# వేసవిలో మంచినీటి కొరత లేకుండా చూడాలి



**ప్రజాపక్షం / బీబీనగర్ :** వేసవికాలంలో ఉష్ణోగ్రత విపరీతంగా పెరగడంతో గ్రామీణ ప్రాంత ప్రజలకు మంచినీటి కొరత లేకుండా చూడాలని యాదాద్రి భువనగిరి జిల్లా ముఖ్య కార్యనిర్వహణ అధికారి శోభారాణి తెలిపారు. శుక్రవారం మండలంలోని రహీంఖాన్ గూడ, రాఘవపూర్ గ్రామాల్లో ఉపాధి హామీ పనులను, గ్రామీణ పారిశుద్య పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ఉల్లంగించకుండా గతంలో ప్రారంభించిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, నూతన అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించవద్దని అధికారులను ఆదేశించారు. అనంతరం మంచినీటి ట్యాంకులను, ఉపాధి హామీ పనులను, పంచాయతీ రికార్డులను ఆమె పరిశీలించారు. ఆమె వెంట ఎంపీడీవో కే.శ్రీనివాస్ రెడ్డి, ఏపీఎం కళావతి, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు. మొదటిసారి కార్యాలయానికి వచ్చిన సీఈఓను ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, సూపరిండెంట్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి



**ప్రజాపక్షం / మోటకొొండూర్:** తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సరఫరాలో అంతరాయంలో వోల్టేజీ సమస్యలతో పంటలు ఎండిపోతున్నాయని, పంటలు ఎండిపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా బిజేపి అధ్యక్షులు పాశం భాస్కర్, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రదాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఫకీర్ రాజేందర్ రెడ్డిలు డిమాండ్ చేశారు. వారు శనివారం మోటకొండూరు మండలంలోని మోటకొండూరు, మేడికుంటపల్లిలలో గాజుల వెంకటేశం, భూమండ్ల చంద్రశేఖర్, పన్నాల శంకర్ రెడ్డి, చంద్రారెడ్డి, అంజిరెడ్డి, పిచ్చిరెడ్డి తదితర రైతుల వ్యవసాయ పంటలను పరిశీలించి రైతులను పరామర్శించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతులను వ్యవసాయ అధికారులచే సర్వే చేయించి ఎకరాకు రూ.40 వేల పరిహారం అందించాలని కోరారు. రైతులకు ఫసల్ బీమా యోజన అందజేయక పోవడం వల్ల రైతులు భారీగా నష్టపోయారని ఆరోపించారు. ప్రభుత్వం తక్షణమే రైతులను ఆదుకోవాలని లేనియెడల భాజపా తరపున రైతులతో కలిసి భారీ ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి యేనం శివకుమార్, భాజపా జిల్లా ఉపాధ్యక్షులు పట్నం శ్రీనివాస్, పన్నాల చంద్రశేఖర్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, మండల అధ్యక్షులు తండా కృష్ణ గౌడ్, జిల్లా నాయకులు పిసరి తిరుమలరెడ్డి, ఆనంతుల పాండు రంగారెడ్డి, మండల మాజీ అధ్యక్షులు జోరుకే ఎల్లేష్, గాజుల బాలరాజ్ గౌడ్, గంగారపు నరేష్, మండల ప్రధాన కార్యదర్శి ఎల్లంల శ్రీధర్ రెడ్డి, ఆలేటి నాగరాజు, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు తొడిగల సురేందర్ రెడ్డి, పల్లా జితేందర్ రెడ్డి, దండు ఉపేందర్, మల్గా అశోక్, బాల నరసింహులు, దాసరి నాగరాజు, బండి కిషన్, మల్లం కృష్ణ, శనిగరం ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారెడ్డిని కలిసిన ఉపేందర్‌రెడ్డి

**ప్రజాపక్షం / ఆలేరు :** రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డిని ఆలేరు మండలం కొల్లూరు గ్రామానికి చెందిన టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి శనివారం రాష్ట్ర సెక్రెటరీ అంబేద్కర్ భవనంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.

# ఎంఎల్‌ఎను కలిసిన డబుల్ బెడ్‌రూమ్ బాధితులు

**ప్రజాపక్షం / భువనగిరి :** డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డిని శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో కలిశారు. తమకు వీలైనంత త్వరగా ఇల్లు మరమ్మత్తులు చేసి లబ్ధిదారులకు ఇల్లను పంపిణీ చేయాలని ఎమ్మెల్యేను వారు కోరారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి జూన్ 4వ తేదీ వరకు ఎలక్షన్ కోడ్ ఉన్నది కావున ఆ తర్వాత రిపేర్ చేసి డబుల్ బెడ్ రూమ్లను అందిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్, చేకూరి సుధాకర్, కొత్త సత్యం, బరిగేశంకర్, శ్రీనివాస్, శివకుమార్, అజార్, ప్రవీణ్, సామల శ్రీనివాస్, మల్లేష్, 300కు పైగా లబ్ధిదారులు పాల్గొన్నారు. అంతకుముందు లబ్దిదారులు సింగన్నగూడెంలో ఉన్న డబుల్ బెడ్ రూంల వద్ద ఆందోళన నిర్వహించారు.

# భగత్ సింగ్ వర్ధంతి



**ప్రజాపక్షం/ఆలేరు :** ఆలేరు పట్టణ కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో గిరిబోయిన స్వామి అధ్యక్షతన భగత్ సింగ్ 93వ వర్ధంతి విజయోత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ పాల్గొని మాట్లాడుతూ మన దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో యువత పాత్ర ప్రధానమైన యువతరం ప్రగతిశీల అభ్యుదయ భావాలను దేశభక్తి లౌకిక ప్రజాస్వామిక ఆలోచనలను నైతిక విలువలను మానవత్వాన్ని అఖిల భారత యువజన సమైక్య నిరంతరం కృషి చేసిందన్నారు. పట్టణ కార్యదర్శి రాజు, పరశురాములు, ఆంజనేయులు, పూలమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యాలయంలో...



ఆలేరు పట్టణంలోని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యాలయంలో భగత్ సింగ్ 93వ వర్ధంతిని జిల్లా కార్యదర్శి మామిడాల బిక్షపతి ఐఎఫ్టుయు జిల్లా అధ్యక్షులు గడ్డం నాగరాజు శనివారం ఘనంగా నిర్వహించారు. వారు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అడివయ్య, సహదేవ్, సోమయ్య, స్వామి, టంగుటూరి మాజీ సర్పంచ్ సమరసింహారెడ్డి, శ్రీను, బీరయ్య, మురళి, ప్రవీణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌సి కార్పొరేషన్ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన రఘు



**ప్రజాపక్షం / తుర్కపల్లి:** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి గారి ప్రీతం జన్మదిన వేడుకల్లో తుర్కపల్లి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సోన్నాయిల రఘు పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో ఎస్సీల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న తమ నాయకుని అడుగుజాడల్లో తుర్కపల్లి మండల బాధ్యతను నిర్వర్తించడం జరుగుతుందని రఘు తెలిపాడు. ఆయనతో పాటు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రయ్య మృతిపట్ల ఎంఎల్‌ఎ సంతాపం



**ప్రజాపక్షం/భువనగిరి :** భువనగిరి పట్టణానికిచెందిన ప్రముఖ విద్యావేత్త ప్రైవేట్ స్కూల్స్ సంఘ రాష్ట్ర నాయకులు చైతన్య విద్యాలయం చైర్మన్ తాడూరి చంద్రయ్య శనివారం గుండెపోటుతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డి మృతుని నివాసానికి వెళ్లి మృతిదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పొత్తంశెట్టి వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు కూర వెంకటేశ్, ఉపెందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.